హంతకుడి వేట!

కంచర్ల రమణ

"సరూ! సరూ!"

హుషారుగా యింట్లో అడుగుపెడ్తూ కేక వేశాడు హరి.

ఆశించిన జవాబు రాకపోయేసరికి, ఆశ్చర్యపోయాడు.

చేతనున్న సూట్ కేసు నడవలో ఉన్న టేబిలుమీద పడేసి లోపలికి వెళ్ళాడు.

సరోజ కన్పించలేదు. కనీసం అత్తయ్యా, మామయ్యలైనా కన్పించలేదు. నౌకర్లు సరేసరి. అందరూ కలిసి మూకుమ్మడి శెలవు తీసుకున్నట్టు ఒక్కరూ అగుపడడం లేదు.

తను శెలవుమీద ఎప్పుడు బొంబాయినుంచి వచ్చినా పెద్ద అట్టహాసం చేస్తారు అత్తయ్యా, మామయ్యా. యిహ, సరోజ సంగతి చెప్పనక్కరలేదు. నానాగొడవ పెట్టేస్తుంది.

కార్లో గెస్ట్ హౌస్ నుంచి వస్తుంది. తనో వి. ఐ. పి. అయి నట్లు మెడలో దండ లేసి రిసీవ్ చేసుకుంటుంది.

"అయ్యో! అదేమిటి బావా? అలా చిక్కిపోయావ్. తిండి మానేసి గాలిమీద మనుషులు బ్రతగలరో లేదో, అని పరిశోధన చెయ్యటం లేదుకదా! కొంపదీసి?"

అంటుంది. సంవత్సరంలో పదిసార్లు శెలవు పెట్టి యింటికి వచ్చినా అవే మాటలు అంటుంది. అత్తయ్య అయితే, తనను చూసీచూడ్డంతోటే, ఆప్యాయంగా "హరీ! యేమిట్రా యిదీ? నీ ఆరోగ్యం గురించి నీకే యింత అశ్రద్ధ అయితే ఎలారా?" అంటూ, కళ్లు ఒత్తుకుంటుంది.

శెలవు అయిపోయి బొంబాయి తిరిగి వెళ్ళిపోయినప్పుడు కూడా యింత హంగామా జరుగుతుంది. అయితే, అందులో చిన్న తేడా మాత్రం ఉంది. తను శెలవుమీద వచ్చానన్న 'సంతోషం' స్థానంలో 'దుఃఖం' చోటు చేసుకుంటుంది.

"మళ్ళా ఎప్పుడొస్తావు బావా?" అంటుంది సరోజ మొహం దిగులుగా పెట్టి.

"బొంబాయి పోయి ఆఫీసరు గిరీ వెలగబెట్టడం ఎందుకు గానీ, యిక్కడే,యేదో ఉద్యోగం చిన్నదయినా చూసుకో కూడదుట్రా?"

అంటాడు మామయ్య మధ్య మధ్య కనీసం నాలుగు సార్లన్నా గొంతు సవరించుకుంటూ.

"మామయ్యా! ఉద్యోగం పురుష లక్షణం అన్నారు... అయినా, నాకు తెలీక అడుగుతాను. మీరిక్కడెందుకు ఉండి పోవడం? నాతో వచ్చెయ్యకూడదూ?"

అంటాడు తను.

"అబ్బా! అబ్బా! యేం పురుషుడండీ!"

అంటూ చేతులూ, కాళ్ళూ విచిత్రంగా తిప్పుతూ అంటుంది సరోజ.

"ఒరే! అల్లుడివైనా, మేనల్లుడివైనా నువ్వేకదట్రా. యిదిగో సరోజ చదువయిపోగానే, మీ యిద్దరికీ పెళ్ళి చేసేస్తాం. ఆ తరువాత మీరు మమ్మల్ని ఎక్కడకు ఈడ్చుకు పోయినా, యిబ్బందిలేదు."

అంటాడు మామయ్య.

అంతవరకూ, చనువుగా, నిస్సంకోచంగా తనతో మాట్లాడే సరోజకు ఏమవుతుందో గాని, తలవంచేసుకుంటుంది. తను ఆమె మొహంలో వెలిగే భావాల్ని పట్టుకోబోతే, వాళ్ళమ్మ వెనుక చేరి, ముహం దాచేసుకుంటుంది.

అలాంటిది, యీసారి, తన ప్రయాణం మొదట్నుంచీ విచిత్రంగా ఉంది.

"వెంటనే బయలుదేరిరా!" అంటూ మామయ్య టెలిగ్రాం కొట్టాడు. ఎందుకో, యేమిటో కారణం చెప్పలేదు. తను ఇంటికి వచ్చివెళ్ళి నెలకూడా కాలేదు. అయినా, టెలిగ్రాం ఇచ్చాడు కాబట్టి అర్జంటు విషయం ఏదో వుండివుంటుందని వెంటనే సూట్ కేసు సర్దుకుని బయలుదేరి వచ్చాడు.

తను వెంటనే బయలుదేరి వస్తున్నట్టు స్టేషను నుంచి టెలిగ్రాం యిచ్చాడు. అయినా, తన కోసం స్టేషన్ కు యెవరూ రాలేదు. ప్రతీసారీ, వి. ఐ. పీ. ఆహ్వానం అందుకునే తనకు కష్టమనిపించింది.

ఇంటి కొచ్చినా, తనను యెదురొచ్చి పలకరించలేదు యెవరూ, కనీసం నౌకర్లన్నా కనిపించి, తన సూట్ కేసు అందుకోలేదు.

క్రింద గదులన్నీ గాలించాక, మేడెక్కాడు హరి.

ఇలా మేడమీద గదిలో కాలుపెట్టాడో లేదో, "అమ్మో! సరోజా! మమ్మల్ని దగాచేసి వెళ్ళిపోయావా తల్లీ!" అంటూ హరికి అత్తయ్య యేడుపు వినిపించింది. హరి కంగారుగా లోపలకు వెళ్ళాడు.

"ఊరుకోవే! వూరుకోవే" అంటూ మామయ్య అంటున్నాడేకాని, అతనికీ దుఃఖం ముంచుకొచ్చేస్తోంది. తువ్వాలుతో కన్నీరు తుడుచుకుంటున్నాడు.

హరి గుండె ఆగినంత పనయింది.

తన సరోజ చనిపోయిందా?

అతని కాళ్ళక్రింది భూమి తొలగిపోయినట్టు, ఉన్న పళంగా, పాతాళ లోకంలోకి జారిపడిపోతున్నట్టు అనిపించింది.

అయినా, అతి కష్టంమీద నిలదొక్కుకున్నాడు.

స్టేషనులో తనని రిసీవ్ చేసుకోవడానికి యెవరూ ఎందుకు రాలేదో, తను ఇంటికివచ్చేసరికి, ఇల్లంతా శ్మశానశాంతితో యెందుకుందో అప్పుడు అర్థమయింది హరికి.

సరోజ చనిపోయిందంటే, హరికి నమ్మకం కలగడంలేదు.

మువ్వలు మోగిస్తున్నట్టుగా ఆమె ఇంకా నవ్వుతున్నట్టుగానే ఉంది. రంగుల బొంగరంలా, ఇల్లంతా కేరింతలు కొడ్తూ తిరుగుతున్నట్టేవుంది. 'ఉండండి ఇప్పుడే వస్తాను' అంటూ పక్కింటికి వెళ్ళినట్టు వుందిగాని, శాశ్వతంగా తన నుంచి దూరమైపోయినట్టుగా లేదు.

"మామయ్యా!"అని పిలిచాడు హరి గొంతు పెగుల్చుకొని.

"బాబూ, యేంచెప్పనురా?...యేంచెప్పనురా? సరోజ నిద్రమాత్రలు మింగి చనిపోయింది."

అంటూ మామయ్య చిన్నపిల్లాడిలా ఏడ్వసాగాడు. హరిని చూడగానే అత్తయ్య ఏడుపు మిన్నుముట్టింది.

మీదను బాంబు పేలినట్టుగా అయింది హరికి.

"ఆత్మహత్యా!"

అడిగాడు హరి, దడదడలాడిపోతున్న గుండెల్ని అదిమిపట్టుకుని.

"దేవుడికి మనవంటే కన్నుకుట్టిందిరా హరీ! చదువుకు

చదువు, అందానికి అందం, హోదాకు హోదా, డబ్బుకు డబ్బు ఉన్న మీ ఇద్దరి అనురాగం, యీడూ జోడూ, అనుకూలత దేవుడు చూడలేకపోయాడు.”

మామయ్య మాట్లాడలేక పోయాడు. దుఃఖం అతని మాటల్ని మింగేసింది.

“సరోజకు ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరమేమొచ్చింది మామయ్యా?”

అడిగాడు హరి, మామయ్య దుఃఖం పొంగు కాస్త తగ్గాక.

“విధిరా! విధి... లేదా, నేను చేసుకొన్న పాపం” నెత్తి కొట్టుకుంటూ అన్నాడు మామయ్య.

అత్తయ్య ఏడుపు యింకా ఉధృతమయింది. గుండె పగిలేలాగు ఏడుస్తూ, నేలమీదపడి పిచ్చిదానిలా దొర్లసాగింది.

“చెప్పు మామయ్యా! సరోజ ఎందుకు ఆత్మహత్య చేసుకొంది?”

కాసేపయాక అడిగాడు మళ్ళా హరి.

“నానోటితో చెప్పలేనురా హరీ! నీకో ఉత్తరం రాసింది సరోజ.”

అంటూ ఓ ఉత్తరం తెచ్చి హరికి అందించాడు మామయ్య.

అది చాలా పెద్ద ఉత్తరం. వణుకుతున్న చేతులతో హరి ఉత్తరం అందుకున్నాడు.

2

“హలో.”

సరోజ తిరిగి చూసింది.

పారలల్స్‌పాంటూ, షర్టూ వేసుకుని, మొహానికి గుండ్రని రంగు కళ్ళద్దాలు పెట్టుకుని, చంకలో ఓ లెదరుబ్యాగుతో ఓ అమ్మాయి చిరునవ్వుతూ కన్పించింది.

“హలో.”

సరోజ పలకరింపు అందుకుంది.

"నా పేరు ప్రియో!...మీ పేరు?"

అందా అమ్మాయి.

"సరోజ."

జవాబిచ్చింది సరోజ.

"మిమ్మల్ని యీ స్టాపులో చాలాసార్లు చూశాను."

"ఉదయం లేస్తే, యూనివర్సిటీకి రావడం, పోవడమే పని. తరుచుగా అవుపిస్తాను యిక్కడ."

"మీరు స్టాపులో చాలా సేపటినుంచి వెయిట్ చేస్తున్నట్టున్నారు."

"అవునండీ! అరగంట అయింది. వెధవది! బస్సులు స్ట్రయిక చేస్తున్నా యేమిటో?"

అంది విసుగ్గా సరోజ.

"అయితే, యిక రావులెండి...ఏంచేద్దాం అనుకుంటున్నారు?"

"ఏముంది? పాదయాత్ర."

"నోనోనో...యింత ఎండలోనా!...మా హోటలు కారుంది. అందులో పోదాం రండి."

సరోజ మోమాటం కనబరిచింది.

"మోమాటం ఎందుకండీ?...అవుసరం ఉన్నప్పుడు మోమాటం పనికిరాదు...కమాన్...ఒక ఫర్లాంగుదూరం మా హోటలు...రండి... నేను అక్కడ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరుగా పనిచేస్తున్నానులెండి."

అంటూ హోటల్ శాండ్ డ్యూన్స్ వైపు దారితీసింది ప్రియో. సరోజ ఆమెను అనుసరించక తప్పలేదు.

హోటల్ శాండ్ డ్యూన్స్‌ని సరోజ ఎన్నోసార్లు బయట నుంచి చూసిందేతప్ప, లోనికిపోయి చూడలేదు.

ఆ హోటల్ గురించి తోటి విద్యార్థులు చాలావిషయాలు

చెప్పారు. రబ్బరు బంతుల్లాంటి అమ్మాయిలు స్పాట్ లైట్ వెలుగులో, ఒంటిమీదున్న బట్టల్ని ఒకటి తరువాత ఒకటి విడిచేస్తూ, చివరకు పూర్తిగా నగ్నం అయిపోయి, నాట్యం చేస్తారనీ, వాటిని చూడడానికి, పెద్ద పెద్ద ఆఫీసర్లు, వ్యాపారస్తులు పెద్ద పెద్ద మొత్తాలు చెల్లించి మరీ చూస్తారనీ విన్నది. తీరా, హోటల్ సమీపించాక "వాట్ అబౌట్ ఎ డ్రింక్?" అంది ప్రియా.

మాటవరుసకు "వద్దు! వద్దు!" అని సరోజ అంది కాని, ప్రియా చూపిన అభిమానాన్ని త్రోసిపుచ్చలేకపోయింది. అదే సమయంలో, హోటల్ లోపల ఎలాగుంటుందో అని కలిగిన కుతూహలాన్ని కూడా అణుచుకోలేకపోయింది.

ఇద్దరూ లోనికి ప్రవేశించారు.

ఎయిర్ కండిషను చేయబడ్డ ఓ గదిలోకి సరోజను తీసుకెళ్ళి "ఇది నా ఆఫీసు రూం" అంది ప్రియా.

సరోజ ఆశ్చర్యపోయింది.

ఆ గదికి ఆఫీసు లక్షణాలేమీ లేవు. ఓ షెల్ఫు లేవు. టేబిలూ కుర్చీలూ లేవు.

అత్యాధునికంగా వున్న ఓ సోఫా సెట్, దానికి కాస్త దూరంగా ఫోం బెడ్ వున్నాయి.

"ఇది లివింగ్ రూంలా వుంది గాని, ఆఫీసురూంలా లేదు."

అనేసింది పైకి సరోజ వుండబట్టలేక.

"మీ యూనివర్శిటీ ఆఫీసు చూశాక, మా ఆఫీసు చూస్తే అలాగే వుంటుంది. పని చెయ్యాలంటే, ఆ సోఫాలో కూచుని చేసుకోవచ్చుగా. ఆ షెల్ఫు, ధూళి అంటే యిక్కడ ఒప్పుకోరు."

చెప్పింది ప్రియా, సరోజ రిమార్కుకి జవాబుగా.

'పనిచేస్తే యిలాంటి ఆఫీసుల్లో చెయ్యాలి. చక్కని వాతావరణం వుంది.'

అనుకుంది సరోజ.

"ఒన్ మినిట్. ఈ టైంలో సర్వెంట్సు ఉండరు. బెల్ కొడితే లాభంలేదు. నేనే వెళ్ళి డ్రింక్స్ తీసుకొస్తాను."

అంటూ ప్రియో, సరోజను సోఫాలో కూచోబెట్టింది.

ప్రియో బయటికి వెళ్ళబోతుంటే, 'కొంపదీసి హాట్ డ్రింక్స్ తీసుకురాదుకదా?' అనుకుంది సరోజ.

"నో హాట్ డ్రింక్స్. ఓన్లీ సాఫ్ట్."

చిన్నగా హెచ్చరించింది సరోజ.

"ఓకే. అయ్ నోయిట్."

చిరునవ్వులు చిందిస్తూ బయటికి కదిలింది ప్రియో.

పావుగంట తర్వాత, ప్రియో వచ్చేంతవరకూ, గదిలోని అలంకరణను పరిశీలిస్తూ గడిపింది సరోజ.

"అయామ్ సారీ! ఫ్రిజ్ వున్న రూం తాళాలు వేసుకుని మేనేజరు ఎక్కడికో వెళ్ళిపోయాడు. తాళాలు వెదికి డ్రింక్స్ తీసుకు వచ్చేసరికి ఆలస్యం అయింది."

తన ఆలస్యానికి క్షమాపణ చెప్పుకుంటూ వచ్చిందిప్రియో. ఆమె చేతిలో డ్రింక్స్‌వున్న ట్రే వుంది.

"డోంట్ బాదర్."

అంటూ సరోజ ప్రియో అందించిన ట్రేలోని ఒక గ్లాసు అందుకుంది.

ట్రేను టీపాయ్‌మీదవుంచి, రెండో గ్లాసు అందుకుని, సరోజ ప్రక్కనువచ్చి కూర్చుంది ప్రియో.

"థేంక్స్" చెప్పి సరోజ తన డ్రింకు త్రాగసాగింది. ప్రియోమాత్రం, తన గ్లాసులో ద్రవాన్ని కాస్త చప్పరించి గ్లాసు అలాగే పట్టుకుని కూచుంది.

సరోజ రెండునిముషాల్లో తన గ్లాసు ఖాళీ చేసేసింది.

"ఇంకోటి కావాలా?" అడిగింది ప్రియో మర్యాదగా సోఫాలోంచి లేవబోయింది.

"చాలు. యిక వద్దండి."

అంటూ, లేవబోతున్న ప్రియోని వెనక్కి లాగి కూచో బెట్టింది సరోజ.

ప్రియో సరోజవైపు తదేకంగా చూస్తూవుంది. సరోజ కళ్లు మత్తుగా వాలిపోతున్నాయి.

"ఏంటిది? ఏంటిది?"

అంటూ రెండుసార్లు మత్తును విదిలించుకోవడానికి ప్రయత్నించింది సరోజ. కాని, లాభంలేకపోయింది.

ఇంకో రెండు నిముషాల్లో, సోఫాలో మత్తుగా నిద్రపోయింది సరోజ.

సోఫాలోంచి చివ్వున లేచింది ప్రియో. చేతిలోని గ్లాసుని టీపాయ్‌మీద వుంచింది.

"కమాన్ ఫ్రండ్స్! క్విక్."

తలుపు తెరచి ప్రియో అనగానే, యిద్దరు యువకులు లోనికి ప్రవేశించారు తొందరగా. అందులో ఒకాయన చేతిలో ఫ్లాష్ కెమేరా వుంది.

ప్రియో చకచకా సరోజ బట్టల్ని లాగేసి నగ్నంచేస్తుంటే రెండోవ్యక్తి, తన బట్టల్ని వదిలేసి నగ్నం అయ్యాడు.

కెమేరావ్యక్తి, ప్రియో కలిసి నగ్నంగావున్న సరోజను దగ్గరలోవున్న ఫోంబెడ్డు మీదకు చేర్చారు.

నగ్నం అయిన యువకుడు, సరోజమీదకు వంగి రకరకాల ఫోజులు యిస్తుంటే, అన్ని కోణాల్లోనూ ఫోటోలు తీశాడు కెమేరా వ్యక్తి.

పావుగంటలో తమపని అయిపోగానే, యిద్దరుయువకులూ అక్కడనుంచి జారుకున్నారు. ప్రియో ఎప్పటిలా సరోజకు దుస్తులు తొడిగింది.

అరగంట తర్వాత, సరోజకు మెలకువ వచ్చింది. కళ్ళు తెరచి చూసి, తాను బెడ్‌మీద వున్నట్టు తెలుసుకుంది.

చప్పునలేచి, "ఐయామ్‌సారీ! మిస్ ప్రియో! ఒళ్లు తెలీకుండా నిద్రపోయాను...సోఫాలోకదూ వున్నాను... ఇక్కడి కెలావచ్చాను?" అంటూ మంచం దిగబోయింది.

"కూర్చోండి. మిస్ సరోజా! మీతో కొన్ని వ్యాపార విషయాలు మాట్లాడాలనుకుంటున్నాను."

అంది ప్రియో, సరోజను మంచందిగకుండా ఆపుతూ. తనతో వ్యాపార విషయాలా? సరోజ ఆశ్చర్యపోయింది.

"యేంటది?"

సరోజ అడిగింది.

"మీకు చక్కని ఫిగరుంది. మా హోటలులో డాన్సు చెయ్యకూడదూ?"

సరోజ ఒక్కక్షణం షాక్ తిన్నట్టుగా అయింది. వెంటనే తేరుకొని—

"జోకు వేస్తున్నట్టున్నారు. నేనేమిటి? డాన్సు చేయడమేమిటి?" అంది.

"మాడరన్ డాన్సు ఉంది చూశారూ! దానికి పెద్దగా తెలియనక్కరలేదు. అవయవాలు యెలా కదిపితే, మగవాడికి కిక్కెరేగుతుందో తెలిసి వుంటే చాలు."

"ఛ! ఛ! నాకుగాని నా పేరంట్సుకిగాని అలాంటిది ఇష్టముండదు. ఇంక ఆరునెల్లు పోతే, నా బావతో పెళ్ళి కాబోతోంది."

"ఆ తరువాత?"

'యేముంది?... నా బావతో స్వర్గసౌఖ్యాలు చవిచూస్తాను' అని సరోజ చెప్పబోయి, సిగ్గుముంచుకు రాగా ఊరుకొంది.

"ఆ తరువాత...పిల్లలు...ముసలితనం...లేదా రోగాలు. చచ్చిపోవడం......అదీ ఒక జీవితమేనా? యానిమల్స్ కూడా ఆ పన్లే చేస్తాయి. వాటికీ మనకీ యేమిటి తేడా?"

అంది ప్రియో తర్కంలో కా స్వత్వంగ్యం మిళాయించి.

సరోజ జవాబియ్య లేదు. తాను ప్రియోతో వాదించడానికి కాలేదు. మర్యాద కోసం పిలిస్తే వచ్చింది. ప్రియో అభిప్రాయాల్ని ఖండించి, ఆమె మనస్సు నొప్పించడం తన కిష్టంలేదు.

మవునం వహించినా, తన మొహం మీది చిరునవ్వు ఆరిపోనియ్య లేదు సరోజ.

ప్రియో మళ్లా ప్రారంభించింది:

"బాగా ఆలోచించండి మిస్ సరోజా! మా హోటలుకు కొత్త అమ్మాయిలు కావాలి. అందుకే మిమ్మల్ని అడగాల్సి వచ్చింది... దాని మాటకేంగాని,మీకు కావలసినంత డబ్బు. షో జరుగుతున్నప్పుడు, యెడ్మయిరర్స్ యిచ్చే డబ్బంతా మీదే. డ్రింక్స్, మీల్సు, మిస్సెలనీ కాక, నెలకు వెయ్యి రూపాయలు జీతం."

జవాబేమిటో చెప్పమన్నట్టుగా ఆగి, సరోజ కళ్ళల్లోకి చూస్తూ కూర్చుంది ప్రియో.

అంతవరకూ సరోజ మొహాన్ని వెలిగించిన చిరునవ్వు అదృశ్య మయ్యింది. దాని స్థానం 'అయిష్టత' ఆక్రమించుకుంది.

"నాకు డబ్బు సంపాయించాల్సిన అవసరం లేదండి. మాకు బాగా ఆస్తి వుంది. అదీగాక, మా బావ, బొంబాయిలో ఆఫీసరుగా పనేస్తున్నాడు. క్లబ్బులో డాన్సుచేసి డబ్బు గడించాల్సిన ఖర్మ నాకులేదు" అంది కొంచెం కటువుగా.

"అయితే, మేం ఫొటోలు తియ్యడం మంచి దయ్యిందన్న మాట" తనలో తాను అనుకున్నట్టుగా అంది ప్రియో.

ప్రియో మాటలు వినగానే, చురుగ్గా ఆమె కళ్ళల్లోకి చూసింది సరోజ.

"యేం ఫొటోలు?"

గాభరాగా అంది సరోజ.

"అదే సరోజా! నీ లాంటి మొండి వాళ్ళను దారికి తీసుకొచ్చే మా సాధనం."

చెప్పింది ప్రియో, వికృతంగా నవ్వుతూ.

సరోజకు అప్పుడు గుర్తు వచ్చింది. తాను మత్తుగా పడి ఉన్నప్పుడు, తనను యెవరో కదుపు తున్నట్టుగా యెందు కనిపించిందో, పదేపదే తన కళ్ళముందు, మెరుపులు కనిపించి యెందుకు మాయమయ్యాయో, అప్పుడు తెలుసుకుంది.

నిస్సహాయంగా, అయోమయంగా ప్రియో మొహంలోకి చూస్తూ వుండిపోయింది.

ప్రియో చెప్పసాగింది:

"మా బాస్ అంటుంటారు యెప్పుడూ. మనం యేం చేసినా పక్కాగా ఉండాలని. గ్లాసుల్లో డ్రింకు తీసుకు వచ్చినపుడు రెండింటిలోనూ, మత్తుమందు కలిపి తీసుకొచ్చాను. నువ్వు తప్పించుకునే అవకాశం ఉండ కూడదని అలా చేశాను. అలాగే, మా ఫొటోల పథకం కూడా. నువ్వు ఒక అందమయిన యువకుడి కవుగిల్లో నగ్నంగా నలిగిపోతున్నట్టు ఫొటోలు తీసాం. నువ్వు మేం చెప్పినట్లు విన్నావా, ఫొటోలు యిచ్చేస్తాం. లేదా, అలాంటి ఫొటోలు వేసుకోవాలని అవు రావురు మంటున్న కొన్ని పత్రికలున్నాయి. వాటికిచ్చేస్తాం. నీ మర్యాదా, గౌరవం మంట గలుస్తుంది. అప్పుడెలాగూ, మా దగ్గరకు రాక తప్పదు."

అమాయకంగా వచ్చి, తానెలాంటి చిక్కుల్లో యిరుక్కుందో సరోజకు అర్థం అయింది. ఆమె గుండెలు భయంతో దడదడ లాడిపోయాయి. నోరెండి పోయింది.

యేం మాట్లాడ్డానికీ నోరు పెగల్లేదు.

స్థాణువులా ఉండిపోయింది సరోజ.

"మిస్ సరోజా! యింటికి వెళ్లు. ఇప్పటికే చాలా ఆలస్యం అయిపోయింది. రేపు కాదు. యెల్లుండి. రాత్రి పది గంటల లోపున నీ అంగీకారం మాకు కావాలి. పోలీసులు వగైరా గొడవలకు పోకు. మాకు ఆ డిపార్టుమెంటుతో సన్నిహిత సంబంధాలున్నాయి... మా దారికి నీవు మర్యాదగా రాక పోతే, నిన్నెలా రప్పించుకోవాలో మాకు తెలుసు. పేపర్ల నిండా నీ ఫొటోలే ఉంటాయి."

ప్రియో మాటలు మవునంగా విని, హోటలు బయటికి వచ్చింది సరోజ.

యూనివర్సిటీ వైపువచ్చి, తిరిగి వెళ్ళిపోతున్న కాళీ ఆటో రిక్షాను ఆపి, యెక్కి, యింటికి చేరుకుంది సరోజ యెలాగో. పక్కమీద వాలి వెక్కి వెక్కి యేడ్చింది. అలసి సొలసి అలాగే నిద్రలోకి జారిపోయింది.

3

తరువాత రెండు రోజులూ నరకయాతన అనుభవించింది సరోజ.

తన అంగీకార మేమిటో తెలియ చెయ్యమంది ప్రియో. కాని, సరోజకున్న స్వేచ్ఛ యేమిటి?

ప్రియో చెప్పిందానికి మర్యాదగా, మెత్తగా ఒప్పుకుంటే సరే! లేకపోతే, బండపద్ధతు లుపయోగించి తనను వారి మార్గానికి తెచ్చుకోగలరు.

పోలీసు రిపోర్టివ్వడం వల్ల మేలుకన్నా, ముప్పే యెక్కు వన్న విషయం ప్రియో హెచ్చరించక పోయినా తనకు తెలుసు.

తనను వదిలెయ్యమని ప్రియోను బ్రతిమాలు కోవడం తప్ప, తన కింకో గత్యంతరం లేదు.

అంత సులువుగా ప్రియో తన అభ్యర్థనకు లొంగక పోవచ్చు. కాని, ఆమె కాళ్లు పట్టుకోడానికైనా తను వెను కాడదు.

బావను తను యెంత గాఢంగా ప్రేమించిందో, బావ కూడా తనసెంత గాఢంగా ప్రేమిస్తున్నాడో ప్రియోకు నచ్చచెప్పాలి. అంత అనురాగ దాంపత్యాన్ని చెడగొట్టడం మంచిది కాదని, ప్రియో హృదయం కరిగి నీరయి పోయే లాగు వేడుకోవాలి.

యెలా తను తన తల్లిదండ్రులకు యేకైకసంతానమో, తన గురించి వాళ్ళెంత దుఃఖిస్తారో, వివరంగా, సవ్యంగా చెబితే, ప్రియో తప్పకుండా తనను వదిలెయ్యడానికి యిష్టపడవచ్చు.

కన్నీళ్లు, కాళ్లు పట్టుకోవడాలు పనిచెయ్యక పోతే, చివ రగా తను ప్రియోకు డబ్బాశ చూపెడుతుంది.

యీ రోజుల్లో డబ్బాశ లేని వారెవరు?

డబ్బు తీసుకుని, ప్రియో తనని తప్పక విడిచిపెట్టేస్తుంది.

తన ఫొటోలున్న ఫిల్ము నెగిటివ్‌లు వెనక్కి తెచ్చుకుని, తన గౌరవం సంరక్షించుకోవాలంటే, తను ఆ మాత్రం నష్ట పోవడానికి సిద్ధపడాలి.

రెండవరోజు సాయంత్రం ఆరున్నర గంటలకు ఓ నిర్ణ యానికి వచ్చింది సరోజ.

మనస్సు కొంత తేలికపడినట్టయింది.

విచారంగా, మౌనంగా ఆలోచనల్లో లీనమై ఉండిపోవ డానికి కారణం యేమిటని, కనీసం వందసార్లయినా అడి గారు సరోజ తల్లిదండ్రులు.

తను మామూలుగానే వున్నానని దమాయించుకు వచ్చింది ప్రతీసారీ.

రాత్రి తొమ్మిది గంటలవుతుండగా, స్నేహితురాలితో రెండోఆట సినిమా కెళ్తున్నానని చెప్పి బయట పడింది

సరోజ.

ముందు ఆలోచించిన విధంగా, హేండ్ బేగ్‌లో అయి దారు వేలు విలువచేసే నగలు వేసుకుంది.

తొమ్మిదిన్నర అవుతుండగా హోటలు చేరుకొంది.

రిసెప్షన్ వద్ద ప్రియో గురించి అడిగేసరికి, ఓ సర్వెంటును తోడిచ్చి, ఆడిటోరియమ్‌లోకి సరోజను పంపింది రిసెప్షనిస్టు.

"ఇంకో అయిదు నిముషాల్లో ప్రియో డాన్సింగ్ వుంది. అదయ్యాక, ఆమె గదిలోకి తీసుకెళ్తాను. అంతవరకూ డాన్స్ చూడండి... డ్రింక్స్ ఏమైనా తెమ్మంటారా?" అన్నాడు పనివాడు.

"నాకేమీ వద్దు," అని సరోజ అనగానే, సలాముచేసి వెళ్ళిపోయాడు పనివాడు.

తనను తెలిసిన వారెవరయినా చూస్తున్నారేమోనని సరోజ గాభరాపడుతూంటే, పెద్దలైట్లు ఆరిపోయాయి. మసక వెలుతురు చిమ్ముతున్న దీపాలు మాత్రం మిగిలాయి.

'బ్రతికిపోయాను' అనుకుని నిట్టూర్చింది సరోజ.

తనకు ముప్పై గజాల దూరంలో ఎదురుగావున్న వేదిక మీద గుండ్రంగా స్పాట్‌లైట్ పడగానే, అటు చూసింది సరోజ.

అదే సమయంలో హోరుమంటూ సంగీతం మొదలయింది.

ఆడిటోరియంలో కూర్చున్నవారిలో ఒక్కసారిగా సందడి తగ్గింది. వారి చూపులు వేదికమీద కేంద్రీకృతమయ్యాయి.

వేదికమీద డాన్సరు అవతరించగానే, చప్పట్లవర్షం కురిపించారు జనం.

ఆడిటోరియంనిండా మత్తుగా అప్పటికే ఆవరించుకున్న సంగీతాని కణుగుణంగా నాట్యం మొదలయింది.

దాన్ని నాట్యం అనడం కష్టం. దానికో శాస్త్రమూ పద్ధతీ ఉన్నట్టు లేదు.

ఒంట్లో రెచ్చిన కామోద్రేకానికి, డాన్సరు తన శరీరం లోని ప్రతి అంగంతోనూ, ఓ భౌతికరూపం ఇవ్వడానికి తంటాలు పడుతున్నట్టుగా వుంది.

వేదికమీద గుండ్రంగా, బలిష్ఠంగా, కండలు పొంగిన శరీరంతో తుళ్లుతోంది ప్రియా.

ఆమె శిరస్సు వెనక్కూ ముందుకూ వుండివుండి విసురు తుంటే, ఆమె జుత్తు కెరటాలుగా లేచిపడ్తూ ఆమె మొహా నికి వింత అందం సమకూరుస్తోంది.

చేతులు కాళ్ళు నిర్విరామంగా, చిద్విలాసంగా గాలిని కోస్తున్నాయి.

ఆమె నడుం ఊపి జెర్క్‌లు ఇస్తుంటే, ఆమె వక్షోజాలు ఉరికిఉరికి పడుతున్నాయి.

ఆమె అలా నాట్యం చేస్తూనే, తన రెండు చేతులు ప్రక్కకు పోనిచ్చి, అంతవరకూ ఆమె కాళ్ళ చివరవరకూ కప్పిన మేక్సీని విప్పేసింది.

ప్రేక్షకులు మెచ్చుకోలుగా చప్పట్లు కొట్టారు.

ఇప్పుడామె మోకాళ్ళపర్యంతం కప్పిన స్కర్టుతో వుంది.

ఇంకో రెండునిముషాలు పోయాక, బ్లౌజు విప్పేసిందామె.

బ్రాతో వుందామె ఇప్పుడు.

మళ్ళా చప్పట్లహోరు ఆడిటోరియంలో.

ఆమె డాన్స్ చేస్తూనే వుంది. ఇంకో పదినిముషా లయ్యాక స్కర్టు వూడదీసేసి, జనంలోకి విసిరేసింది.

అందుకుంటూ, యీలలు వేసారు కొందరు యువకులు.

విస్ట్రింగ్ తో నిల్చుందామె చివరకు.

ఏపుగా యెదిగిన ఆమె తొడ నిగనిగలమీద స్పాట్ లైట్ కాంతి నిలవజాలక జారిపోతోంది మనోహరంగా.

ప్రేక్షకులు వేడెక్కిపోయారు.

"అదిమాత్రం యెందుకు? తీసెయ్యి! తీసెయ్యి!" కొంత

మంది పిచ్చిగా అరుస్తున్నారు.

అయినా, ఆమె తియ్యలేదు.

ఆమె అలా గుండ్రంగా, బంతిలా తిరుగుతూ వేదికమీద గంతులు వేస్తోంది.

ఇంకో అయిదు నిముషాలు పోయాక, బ్రా కూడా విప్ప సాగింది.

ప్రేక్షకులు ఊపిరి బిగబట్టారు.

బ్రా తీసెయ్యగానే ఒకే ఒక సన్నని నైలాన్ పేలిక, ఆమెనగ్నవక్షాల్ని పూర్తినగ్నం కాకుండా కాపాడుతోంది.

ప్రియో నాట్యాన్ని చూస్తున్న సరోజ గుండెలు పట్టుకున్నాయి.

తనను ప్రియో చెయ్యమన్న నాట్యం ఇదే నన్న మాట! ఛీ! ఛీ! తను యీ నాట్యం చెయ్యగలదా? తను యెలాగో చెయ్యగలిగినా, అది తెలిసి తన తల్లిదండ్రులు బ్రతికివుంటారా? తన బావ జీవించగలడా?

తన యెత్తు ధనం ఇచ్చినా, బట్టబయలుగా, అసహ్యంగా అంగాంగాలు చూపించే యీ నాట్యం తను చెయ్యలేదు.

డాన్సు పూర్తయిపోయింది. లైట్లు వెలిగాయి.

ఇందాకటి పనివాడు వచ్చి సరోజను ప్రియో దగ్గరకు తీసుకెళ్ళాడు.

ప్రియో యింకా విస్ట్రింగ్ తోటి, రిబ్బన్ తోటి వుంది.

"యేంటి నిర్ణయించుకున్నావు సరోజా!"

సరోజ లోనికి రాగానే అడిగింది ప్రియో.

"మిస్ ప్రియో! మీకు వెయ్యి దండాలు పెడ్తాను. మీ డాన్సు ఇప్పుడే చూశాను. అలాంటివి నా ప్రవృత్తికే విరుద్ధం. నేను చచ్చినాసరే ఆ నాట్యం చెయ్యలేను. నన్ను వదిలెయ్యండి."

తన మనస్సులోని అయిష్టత అంతా మొహంలో కన్ప

రుస్తూ అంది సరోజ.

"ఓహ్!...ఇంకా మొదట్లోనే వున్నావా? మాటు వేసి వేసి నిన్ను పట్టాం. అంతకుముందు ఇంకో రెండు నెల్లు నీవు మాకు పనికొస్తావో, లేదో అని పదికి వందసార్లు పరీక్షించి చూసుకొన్నాం. నిన్ను విడిచిపెట్టే ప్రసక్తే లేదు."

సరోజ కళ్ళల్లోకి విసుగ్గా చూస్తూ అంది ప్రియో.

"అలా అనకండి మిస్ ప్రియో! నా తల్లిదండ్రులకు నేనొక్కర్తినే సంతానం. వాళ్లు ఇలాంటివి భరించలేరు. వెంటనే గుండెపగిలిచచ్చిపోతారు. నా బావ పిచ్చివాడయిపోతాడు. ఇవి చేతులు కావు... కాళ్ళు...నన్ను వదిలెయ్యండి...నా మీద జాలి చూపండి."

ప్రియో చేతులు పట్టుకుని ప్రాధేయపడసాగింది సరోజ.

"మిస్ సరోజా! నిన్ను వదిలేస్తానన్న ఆశ పెట్టుకోకు. మేం వదలడం అసంభవం."

సరోజ చేతులు విదిలించుకుంటూ,అంది ప్రియో కఠినంగా.

సరోజ ప్రియో పాదాలమీద పడిపోయింది వెంటనే.

"ఇవిగో! మిస్ ప్రియో!"

హాండ్ బాగ్ లోంచి నగలు తీసింది బయటికి.

"ఇవి అయిదారు వేల విలువచేస్తాయి. ఇవి తీసుకో. నన్ను వదిలిపెట్టు."

ప్రియో కాళ్లు పట్టుకుని వదలకుండా ఏడుస్తూంది సరోజ.

"యూ! స్టుపిడ్! వదులు! పడిపోతాను. నన్ను బ్రైబ్ చేద్దామని వచ్చావా? యీ డబ్బు ఒక్కరోజులో సంపాయిస్తుంది మా హోటల్."

అంటూ సరోజ పట్టు విడిపించుకోవడానికి శతవిధాలా ప్రయత్నించింది ప్రియో. కాని విఫలురాలయింది.

వెంటనే చప్పట్లు చరిచింది.

ఓ పనివాడు ప్రత్యక్షమయ్యాడు మరుక్షణంలో.

"జాన్‌ని పిలు!"

పనివాడ్ని ఆదేశించింది. పనివాడు మాయమయ్యాడు.

అయిదు నిముషాల్లో జాన్ అక్కడకు వచ్చాడు. జాన్ నల్లగా, పొడుగ్గా, బలిష్ఠంగా అవుపిస్తాడు. బయటకు వెళ్ళే టప్పుడు తప్ప షర్టు వేసుకోడు. హోటల్లో ఉన్నప్పుడు పాంటుతో తిరిగేస్తుంటాడు.

పెద్ద పెద్ద స్టెయిన్‌లెస్ స్టీలు బిళ్ళలున్న పెద్ద గొలుసు అతని మెడలో వుంది. అది అతని ఛాతీ కండల మీద కదులుతూ శబ్దం చేస్తోంది, అతడు నడుస్తుంటే.

"అల్లరి చేస్తోందా?"

లోనికి వస్తూనే అడిగాడు జాన్.

"యా."

అంది ప్రియా.

"అయితే, బాస్ చెప్పింది చెయ్యక తప్పదన్నమాట."

అంటూ జాన్ సరోజను సమీపించాడు. ప్రియా కాళ్ళను చుట్టివేసిన ఆమె చేతుల్ని సునాయాసంగా, తోటకూర కాడల్ని వంచినట్టుగా వంచి వెనక్కి లాగి పట్టుకున్నాడు.

"నువ్వెళ్ళు. ఆమె సంగతి నేను చూసుకొంటాను."

అన్నాడు జాన్ సరోజను దగ్గరున్న మంచంవద్దకు నడిపించుకుంటూపోతూ.

అంతవరకూ ఏడుస్తూ బిత్తరపోయి చూస్తున్న సరోజ సంగతి గ్రహించింది.

"మిస్ ప్రియా! ప్లీజ్. ఇది నీకు ధర్మంకాదు," ప్రియా వైపు తిరిగి అరిచింది సరోజ. సరోజ అరుపులు, ప్రార్థనలు పట్టించకోకుండా వెళ్ళిపోయింది ప్రియా.

సరోజను మంచంమీదకు గిరవాటు వేశాడు జాన్.

మొండి ఆడవాళ్ళను లొంగదీసుకోవడంలో జాన్ ప్రతిభావంతుడు. హోటలు అతడ్ని పోషిస్తున్నది కొంత

వరకూ అందుకే.

సరోజ చేతులూ కాళ్లూ విదిలించుకుంటూ, ఎంత ప్రతిఘటిస్తున్నా, ఆమెను వివస్త్రను చేశాడు.

ఆ తరువాత, చాకులా తనపని తను చేసుకుపోయాడు.

ఆమె శరీరంలోని అంగఅంగాన్ని పీల్చి పిప్పిచేశాడు.

"బావా!...అలా జరక్కూడనిది నా జీవితంలో జరిగిపోయింది బావా! జాన్ నా అవయవాలతో బంతాట ఆడాడు. నన్ను చెరిచాడు. నన్ను నాశనంచేశాడు. బావా, అందుకే నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యకు సిద్ధపడ్డాను. వచ్చే జన్మకయినా, నీ భార్య నయ్యేలాగు దీవించు బావా!

ఇట్లు
అభాగ్యురాలు
నీది కాలేకపోయిన
సరోజ.

ఉత్తరం చదవడం పూర్తిచేశాడు హరి. హరి కళ్ళల్లోంచి నీళ్లు టపటపరాలాయి.

అంతవరకూ ఉగ్గబట్టుకు కూర్చున్న అతని దుఃఖం కట్టలు తెంచుకుంది.

"సరోజా! ఎంతపని చేశావు సరూ!" అంటూ చిన్నపిల్లవాడిలా ఏడవసాగాడు.

కొంతసేపయ్యేసరికి అతని దుఃఖావేశం కొంత తగ్గింది.

"ఈ ఉత్తరంతో పోలీసు రిపోర్టు యివ్వలేకపోయావా మామయ్యా?"

అడిగాడు హరి.

"ప్రయోజనం ఏమిటిరా? అదేలాగూ చచ్చిపోయింది. రిపోర్టు యిస్తే శవ పంచాయితీ అంటారు. దాన్ని కోస్తారు. మనందర్నీ నాలుగురోజులు అదీ యిదీ ప్రశ్నించుతారు, మనకేవో దురూహాలున్నట్టు. అయినా, ఆ హోటలువాళ్ళకు

పోలీసు డిపార్టుమెంటుతో సన్నిహిత సంబంధాలున్నాయని రాసింది...రిపోర్టు యిస్తే ఏక్షను తీసుకోరు. మనకు ఎక్కడ లేని అప్రతిష్ఠమాత్రం మిగులుతుంది.''

వివరించాడు మామయ్య.

అతను చెప్పింది సబబుగానే తోచింది హరికి.

రెండురోజులు భారంగా గడిచాయి.

హరి ఎంత ప్రయత్నించినా, సరోజ మరపున పడటం లేదు. ఇంట్లోవున్న ప్రతివస్తువూ, ప్రతిచోటూ, ఆమెనే పదేపదే గుర్తుకు తెస్తున్నాయి.

సరోజ పగలు అతని కళ్ళల్లోనూ, రాత్రి అతని కలల్లోనూ కాపురం చేస్తోంది.

రాత్రిళ్లు నిద్రపోవాలని యిలా కన్నుమూస్తే, సరోజ పిలుస్తున్నట్టు అన్పిస్తుంది.

అంతే! మెలకువ వస్తుంది. మరి నిద్ర రాదు.

రోజు గడవడం కష్టమయిపోతోంది. కాలాన్ని నెట్టడానికి సిగరెట్లు త్రాగడం ఆరంభించాడు. దాంతో బుర్ర వేడెక్కిపోయి, నిద్ర యింకా దూరం కాసాగింది.

మనస్సు చికాగ్గా వున్నప్పుడు, త్రాగుడు కొంత ఉపశమనం కలిగిస్తుందని ఎవరో చెప్పగా విన్నాడు.

త్రాగుడు ఆరంభించాడు.

పరిస్థితిలో మార్పులేదు.

త్రాగుడు మైకంలోకూడా సరోజ జ్ఞాపకాలు అతన్ని వదలలేదు.

తన జీవితాన్ని యింత దుర్భరస్థితికి దిగజార్చడానికి ప్రియోకి వున్న అధికారమేమిటి?

అలాంటి దుర్మార్గాల్ని, అక్రమాల్ని సహిస్తూ ఊరుకోవడమేనా?

ఎదిరించాల్సిన అవసరంలేదా? అరికట్టాల్సిన బాధ్యత

అక్రమాల్ని, అరాచకాల్ని ప్రబలకుండా చెయ్యాల్సిన పోలీసు డిపార్టుమెంటే, నేరస్తులతో యేకమయిపోయి అన్యాయంతో చేతులు కలిపి, న్యాయాన్ని, ధర్మాన్ని రక్షించకుండా కూర్చుంటే, యేం చెయ్యాలి? ఆలోచనలతో అతని బుర్ర వేడెక్కిపోసాగింది.

చట్టాన్ని తిడుతూ కూచుంటే లాభంలేదు.

పోలీసుల్ని తప్పుబడుతూ ఊరుకుంటే ప్రయోజనం లేదు.

తను ఊరుకుంటే, తన జీవితాన్ని వక్ర మార్గం పట్టించిన వాళ్ళు, యింకా బలిసి పోతారు. ఇంకా బలవంతులయి పోయి విర్రవీగిపోతారు. ఇంకొన్ని అన్యాయాలు చేస్తారు. ఇంకొందరు అమాయకులు బలైపోతారు. ఇంకొంతమంది సరోజలు నిస్సహాయంగా స్వార్థం కాళ్ళక్రింద నలిగిపోతారు.

లాభం లేదు.

ఇందు కొకటే మార్గం. ప్రియోపైన ప్రతీకారం తీర్చుకోవాలి! రక్తానికి రక్తం బదులు!!!

ఒక నిశ్చయానికి వచ్చాడు హరి.

4

"మిస్ ప్రియోని కలుసుకోవాలి."

రిసెప్షన్ వద్ద కూచున్న అమ్మాయితో అన్నాడు హరి. అమ్మాయి తలెత్తి అతని వైపు చూసింది.

మామూలుగా అవుపించాలని యెంతో జాగ్రత్త తీసుకున్నాడు హరి. కాని లాభంలేకపోయింది.

మితిమీరి తాగడంవల్ల యెరుపెక్కిన కళ్ళు, అదే పనిగా పొగతాగడం వల్ల నలుపెక్కిన పెదవులు, దువ్వుకోక క్షవరం చేయించుకోక వదిలేస్తే, అల్లిబిల్లిగా చిక్కులు పడి పోయిన జుట్టు-అతని రూపం ఆ అమ్మాయికి నచ్చలేదు.

అయిష్టంగా మొహం పెట్టింది.

"ఎపాయింట్ మెంట్ యిచ్చిందా?

అడిగింది అమ్మాయి.

"లేను."

చెప్పాడు హారి.

"అలాగయితే లాభం లేదు."

అని అమ్మాయి అంది గాని, ఓ నిముషం పోయాక, ఓ నంబరుకు ఫోను డయలు చేసింది.

అవతల ఫోను పలకగానే

"మిస్ ప్రియో! మీ కోసం యెవరో వచ్చారు. పంపించ మంటారా లోనికి?" అంది ఫోనులో.

తరువాత రెండు నిముషాలు అవతలనించి జవాబు విన్నాక, ఫోను దూరంగా తప్పించేసి,

"మీ పేరేమిటో, మీరెందుకు ఆమెను కలుసుకోవాలను కుంటున్నారో, కనుక్కో మంటోంది. ఏం చెప్పమంటారు?"

అడిగింది అమ్మాయి, హారి వైపు చూసి.

"పేరు చెబితే, ఆమె పోల్చుకోలేరు లెండి. ఇవాళ నే నెందు కొచ్చానో, ఆమెకే చెప్పాలని నిశ్చయించుకు న్నాను."

అన్నాడు హారి.

హారి చెప్పిన మాటల్ని, ఫోనులో పలికిందా అమ్మాయి.

నిముషం అయ్యాక ఫోను పెట్టేస్తూ—

"సారీ! ప్రియో మిమ్మల్ని కలుసుకోవడానికి నిరాకరిం చింది" అందా అమ్మాయి.

"నో!నో! నేను ఆమెను వెంటనే కల్సుకోవాలి."

నిరుత్సాహం ఒకవైపు, అవమానం ఒకవైపు రెచ్చ కొట్టిన కోపంతో అన్నాడు హారి.

హారిని చూడగానే ఆమెలో కలిగిన అనుమానాలు దాంతో

ఓ నిశ్చితరూపం పొందాయి.

యేదో ఓ అల్లరి లేవదీయడానికి హరి వచ్చాడనుకుందా అమ్మాయి.

"మిస్టర్! మర్యాదగా బయటికి వెళ్ళిపోండి. లేకపోతే, మా సెక్యూరిటీని పిలవాల్సి వస్తుంది."

బెదిరించిందా అమ్మాయి.

దాంతో హరి కోపం ఇంకా రెచ్చిపోయింది.

కుడిచేయి పిడికిలి బిగించి, ఆవేశంగా ఊపుతూ—

"మిస్ ప్రియోను నేను తక్షణం చూడాలి. పంపుతారా? పంపరా?" అని రెట్టించాడు.

ఈ దృశ్యాన్ని యెక్కడనుంచో పరిశీలిస్తున్నట్టున్నారు ఇద్దరు దృఢకాయులు గబగబా వచ్చి, హరిని రెక్క పుచ్చుకు పట్టుకుని, వీధిలోకి లాక్కుపోసాగారు.

తన అశక్తత అర్థం చేసుకున్నాడు హరి.

"నా కారుంది తీసుకుపోనీండి" అన్నాడు వాళ్ళతో, బయటకు వెళ్ళిపోవడానికి సంసిద్ధత తెల్పుతూ.

"అబ్బో! నీకో కారు కూడానా?"

వెటకారం చేశారు ఆ మనుషులు.

వారి పట్టు విదిల్చుకుని, తన కారు వద్దకు వెళ్ళబోతుంటే హరిని మళ్ళా పట్టుకుని నిలబెట్టారు.

"చూడు మిస్టర్! మళ్ళా యీ హోటలు ఛాయలకు రాకు. వచ్చావో, నీ ఒంట్లోని అన్ని భాగాలతో తిరిగి వెళ్ళవు. ఆ విషయం గుర్తుంచుకో."

అని చెప్పి అతడ్ని వదిలేసి లోనికి వెళ్ళిపోయారు.

జేబులోని పిస్టలు తీసి, ఆ యిద్దర్నీ అక్కడే టపాటపా మని కాల్చేద్దామా అన్నంత కోపం కలిగింది తడడికి. కాని నిగ్రహించుకున్నాడు.

ఆ కిరాయిమనుష్యుల్ని చంపడం తన ధ్యేయంకాదు. మిస్

పిస్రియోని వాతమార్చాలి.

తను వచ్చిన పని అతి సులువుగా నెరవేరుతుందను కున్నాడు. తను ప్రియోకోసం అడగ్గానే, తనలో పనివాడ్ని తోడిచ్చి ప్రియో వద్దకు పంపుతారు. ప్రియో ఎవరో కను క్కొని గుర్తుపట్టాల్సిన బాధ తనకు తప్పుతుంది అను కున్నాడు.

కాని, తనపథకం అంతా తారుమారయింది. శాశ్వతంగా తను ఆ హోటల్లోకి ప్రవేశించగలిగే అవకాశం పోగొట్టు కొన్నాడు.

ఇంటికి తిరిగి వస్తూ, త్రోవపొడుగునా, తన దురదృ ష్టాన్ని, తన తెలివితక్కువ ప్రవర్తన్ని పదేపదే నిందించు కున్నాడు హరి.

5

ప్రియోను ఇంతవరకూ హరి చూళ్లేదు. ఆమె ఎలాగుం టుందో తెలుసుకోవడమే గాకుండా, ఆమె గురించి చాలా భోగట్టా కావాలి. మళ్ళీ ఆ హోటలుకు వెళ్ళితే తనను మక్కె లిరగతంతారు? మరి ఏంచేయాలి?

ఆమె యిల్లు ఎక్కడ? ఏయే వేళప్పుడు బయటికి వస్తుంది? ఏయే ప్రదేశాలకు తరుచుగా వెళ్తుంది?

ఆ హోటలుతో బాగా పరిచయమున్న వ్యక్తి, ఆ విషయ మంతా చెప్పగలడు. తనకలాంటి వ్యక్తి సాయంకావాలి.

అలాంటి వ్యక్తికోసం, హోటలుముందు బీటుకానీ, హోట లుకు తరుచుగా వస్తూపోయేవాళ్ళెవరో పరిశీలించసాగాడు హరి.

వారం రోజులపాటు ముప్పొద్దులా బీటుకాసిన మీదట ఒకాయన్ను పట్టుకోగలిగాడు హరి.

అవాళ ఆయన తనకారులో రాలేదు. టాక్సీలో వచ్చాడు. తిరిగి టాక్సీలో వెళ్ళిపోవడానికి టాక్సీ కోసం యెదురుచూడ

సాగాడు.

తనకు అదే మంచి అవకాశం అనుకున్నాడు హరి.

తన కారు తీసుకెళ్ళి, అతనిముందు ఆపి, "కమాన్ సార్. ఊళ్ళోకేనా? రండి. డ్రాప్ చేస్తాను. నేనూ టౌన్‌లోకే పోతున్నాను" అన్నాడు.

ఆవ్యక్తి కాస్సేపు మొహమాటం ప్రదర్శించాడు. కాని, డోరు తెరిచి, లోనికి రమ్మని హరి ఒత్తిడి పెంచడంతో ఆయన లోనికివచ్చి కూర్చున్నాడు.

హరి కారు స్టార్టు చేశాడు. కారు బయలుదేరింది.

"ఎక్కడికి వెళ్ళాలనుకుంటున్నారు?"

అడిగాడు హరి.

చెప్పాడా వ్యక్తి.

"మీరు తరుచుగా వస్తారనుకుంటాను యీ హోటలుకి."

అన్నాడు హరి; యథాలాపంగా అడుగుతున్నట్టు కనిపించడానికి ప్రయత్నిస్తూ.

"ఈ హోటలంటే నాకు చాలాయిష్టం. కర్టియస్ సర్వీసు. అంతకన్నా, జిలేబీల్లాంటి అమ్మాయిలు. ఓసారి యీహోటలుకు వచ్చినవాడు పెర్మనెంటు కస్టమరు అయిపోతాడు."

అలాగ, ఆ హోటలు ఏజంటులాగ, ఏవేవో చెప్పుకు పోసాగాడా వ్యక్తి.

ఆ వాక్ప్రవాహానికి అడ్డుతగులుతూ —

"ఆహోటల్లో ప్రియో అనేఅమ్మాయి ఉందనుకుంటాను" అన్నాడు హరి.

"అదా? అది నాలవ్ ... ఆమె గురించి మీ కెలా తెల్సు" అడిగాడా వ్యక్తి.

వెంటనే జవాబివ్వడానికి యిబ్బందిపడ్డాడు హరి. కాని, కాస్సేపట్లో సర్దుకుని,

"మీలాంటి రెగ్యులర్ కస్టమర్సే చెప్పారు. ఆ అమ్మాయి

చాలా అందంగా వుంటుందట!" అన్నాడు.

"అందమా!...అలాంటిలాంటి అందం కాదు. అందానికి నిర్వచనంగా ఆ అమ్మాయినే చెప్పకోవాలి. యేం తొడలు? యేం నడుం? యేం ఆ వక్షాల బిగువు?"

యేవేవో ఊహలలో యెగిరిపోసాగాడు ఆ వ్యక్తి ప్రియో గురించి చెప్తూ.

"ఆ అమ్మాయిని అంత వర్ణిస్తున్నారు...ఆమెను తరుచుగా కలుసుకుంటూ రనుకుంటాను?"

కలుసుకుంటే, ఆమె యిల్లెక్కడుందో అతన్ని అడిగి తెల్సుకుందామని, చాతుర్యంగా ఆ ప్రశ్న వేశాడు హరి.

"అబ్బే లేదండి!... ఆమెను యింటివద్ద కలుసుకోవటమా?... అది బంగారపు పిట్ట. నా లాంటి వాళ్లు కాదు కదా, నన్ను తలదన్నిన వాళ్ళు కూడా పోషించలేరు. ఆమె డాన్సు చూస్తాను తరచుగా. అంతే!"

అతని మాటలు విని హరి నీరుగారిపోయాడు. కాని, తను పొందిన నిరాశను కన్పడనీయకుండా, అతను పెట్టుకున్న నల్ల కళ్ళద్దాలు కాపాడాయి.

ఓ క్షణం అయ్యాక.

"పోనీ, నేను ట్రై చేస్తాను. ఆమె రేటెంతో చెప్పండి" అంటూ సంభాషణను యింకో ప్రక్కకు మళ్ళించాడు హరి.

"బాబూ!ఆ వివరాలు నాకంతగా తెలియవు. నేనెప్పుడూ కనుక్కోలేదు. డాన్సు చేస్తూ, దగ్గర కొస్తే, ముద్దో కవుగిలింతో, వేళ్ళతో, సవరింపో పొందాలంటేనే వంద చదివించుకోవాలి."

అని చెప్పి ప్రియో గురించి పూర్తి వివరాలు చెప్పడానికి తన అశక్తత వెల్లడించాడు ఆ వ్యక్తి.

"పోనీ క్లబ్ లోఆమె గదెక్కడుంటుందో చెప్పగలరా?" తన ప్రయత్నం విఫలమయి పోయిందే అన్న విసుగులో

అడిగేశాడా విషయం హారి ఉండబట్టలేక.

"డాన్సింగ్ హాలుదాటి నేనెప్పుడూ లోనికిపోలేదండి."

ఆ వ్యక్తి అలా అనేయగానే, ఇక తన ప్రయత్నం ఫలించదని ఊరుకొన్నాడు హారి.

రెండో వైపుకు మొహం త్రిప్పుకుని, తన పథకం అంతా నేలమట్టం అయినందుకు, ఆ వ్యక్తిని కసిగా తిట్టాడు హారి నిశ్శబ్దంగా.

"మాయిల్లు వచ్చేసిందండి. ఆపండి."

అని ఆ వ్యక్తి అనగానే హారి కారాపాడు. ఆవ్యక్తి బయటికి దూకాడు. "థాంక్స్" చెప్పి వెళ్ళిపోయాడు.

"నోమెన్షన్" అని చెప్పడానికికూడా హారికి మనసొప్ప లేదు. కారు రివ్వున మళ్ళించి, యింటిదోవ పట్టించాడు.

6

ఈసారి, హోటలులో పనిచేస్తున్న వాడితో స్నేహం చేసి, ప్రియో గురించి భోగట్టా రాబట్టాలని నిశ్చయించుకున్నాడు హారి.

పదిరోజులపాటు హోటలుముందు కాపలాకాసి, ఎలాగయితేనేం, లక్ష్మణరావు అనే పనివాడ్ని స్నేహం చేసుకొన్నాడు.

బాగా చనువు ఏర్పడ్డాకగాని, తనకు కావాల్సిన విషయాలు లక్ష్మణరావుని అడగదల్చుకోలేదు హారి.

ఏర్పడ్డ స్నేహం నాలుగురోజులు నలగనిచ్చాడు.

ఆ రోజు లక్ష్మణరావు చాలా హుషారుగా ఉన్నాడు. అదే మంచి తరుణం అని భావించాడు హారి.

"మీ హోటల్లో జాంపండులాంటి ప్రియోఅనే అమ్మాయి వుందట" అడిగాడు హారి.

"బాబోయ్! దానిపేరు చెప్పకండి. నాగుండెలు దడ దడ లాడిపోతాయ్."

అన్నాడు లక్ష్మణరావు భయంగా.

"ఏం? ఏమిటి సంగతి? పెంకిదా? రౌడీదా?"

"దాన్ని రాక్షసిముండ అని పిలవండి సార్! కొత్తకొత్త అమ్మాయిల్ని పట్టి హోటలుకు సప్లయి చేస్తుందది. బయటికి తాను పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరని చెప్పుకుంటుంది."

"అదో పెద్ద నేరం యేమిటి? ఆ అమ్మాయిలు యిష్టపడి వస్తున్నారు. తాను మధ్యపడి,హోటలుకు అప్ప చెప్తోంది."

"మీరలా అనకండి సార్! అవతలి ఆమెకు యిష్టమున్నా లేకపోయినా ఊరుకోదు. ఈ మధ్య ఏమయిందను కున్నారు. ఒకామెను తీసుకొచ్చింది. ఆమె ఒప్పుకోలేదు. జాన్ గాడితో రేప్ చేయించింది. చెడిపోయి, తమ వద్దనే తప్పకపడి వుంటుంది కదా అని."

ఆ మాటలువినగానే హరికికోపం యెగదన్నుకు వచ్చింది, యెంత నిగ్రహంతో ఉన్నా.

'తన సరోజలాగే, యింకో అమ్మాయి ప్రియో వంచనకు బలై పోయింది!' అనుకున్నాడు హరి.

క్షణంలో రక్తారుణాలయిన అతని కన్నులు చూసి, లక్ష్మణరావు భీతిచెందాడు.

ఆ రోజు లక్ష్మణరావు హరిలో కొత్త వ్యక్తిని చూశాడు. యేదో ఒక ఉద్దేశంతో, హరి తనతో స్నేహం చేస్తున్నాడన్న అతని అనుమానం రుజువయి నట్టనిపించింది.

తన భావాన్ని అంచనావేస్తున్న లక్ష్మణరావు చూపుల్ని అర్థం చేసుకున్నాడు హరి, మామూలు కావడానికి ప్రయత్నిస్తూ.

"అదంతా ఎందుకుగానీ, ప్రియో వుండేది హోటల్లోనా? బయటా?"

అడిగాడు హరి.

"యెందుకు సార్? మీకివన్నీ. ప్రియోని ఓసారి చూద్దా మనుకుంటున్నా రేమిటి?"

చిలిపిగా నవ్వుతూ అన్నాడు లక్ష్మణరావు.

లక్ష్మణరావు ప్రశ్నలోని ప్రమాదాన్ని ఇట్టే గ్రహించాడు హరి.

ప్రియోను పొందాలన్నదే తన ఉద్దేశం అయితే, లక్ష్మణ రావుతో స్నేహం చెయ్యడం వంటి డొంక తిరుగుడు పద్ధతులు అనవుసరం.

అలాంటప్పుడు, తను అతనితో స్నేహం చెయ్యడంలో ఆంతర్యం యేమిటి? మొదలయిన అనుమానాలు వస్తాయి లక్ష్మణరావుకు, తను 'అవును' అన్న సమాధానం చెబితే.

హరి చప్పున ఆలోచించాడు. మాట మార్చేశాడు.

"ఆమెకు యివ్వడానికి నాకంత డబ్బేదీ? ఆవిడ్ని పొంద లేను కాని, ఆవిడ్ని బట్టలు లేకుండా, చూడాలని వుంది. తలుపుసందుల్లోంచి చూసే అవకాశం దొరుకుతుందేమోనని ఆమె ఎక్కడుంటోందని అడిగాను."

నవ్వుతూ చెప్పాడు హరి.

"బస్! దానికేనా? ఓసారి ఆమె కాబెరాకు రండి. అక్కడ ఆమె చూపించిన దానికన్నా, వేరేగా మిగిలి పోయినవేవీ లేవు, తలుపుసందుల్లోంచి చూడ్డానికి."

అన్నాడు లక్ష్మణరావు.

మళ్లా పరిస్థితి మొదటికే వచ్చినందుకు, లోలోపల ఎంతో విచారించాడు హరి. తన దురదృష్టాన్ని కసిదీరా తిట్టుకు న్నాడు.

"పోనీ ఆ ఛాన్సయినా యిప్పించు."

అన్నాడు దిగులుగా, ఏంచేసేదిలేక.

"దానేముందిసార్. ఓ ఏభై మీవి కావనుకుంటే, యీ రాత్రే ఆమెను మీకు చూపిస్తాను."

తేలిగ్గా నవ్వేస్తూ అన్నాడు లక్ష్మణరావు.

"అలాగే! ఏభయి పోతేపోసీ. ఇవాళ రాత్రికి ఛాన్సు యిప్పిస్తావుకదూ?"

అలాగయినా, తనకోరిక నెరవేరితే చాలు అన్న ఆశ, అంతటి నిరాశలోనూ మెరుపులా మెరిసింది.

"అదెంతపనండీ! ఈవాళ రాత్రి ఆమె స్పెషల్ ప్రోగ్రాం వుంది. హోటలుకువచ్చి నాగురించి అడగండి. మీకే అడ్డూ లేకుండా లోపలికి తీసుకెళ్తాను."

హామీ యిచ్చాడు లక్ష్మణరావు.

రాత్రి తొమ్మిదిన్నర అవుతుండగా, హోటలు వద్దకు పోయి లక్ష్మణరావు గురించి అడిగాడు హరి.

తాను లక్ష్మణరావుకోసం వచ్చానని, హరి అనగానే యిద్దరు బలిష్టమయిన వ్యక్తులు బయటకువచ్చి అతన్ని రోడ్డు మీదకు లాక్కొచ్చి, జన్మలో మరిచిపోలేని నాలుగు గుద్దులు యిచ్చారు.

లక్ష్మణరావు జాగ్రత్తగా కాపాడుకుంటూ వస్తున్నదీ, హరి గ్రహించలేకపోయినదీ ఓ రహస్యం వుంది.

తమ హోటలుమీద గానీ, హోటలులో పనిచేసే ప్రముఖ వ్యక్తుల మీద గానీ, అఘాయిత్యం తలపెడ్తూన్నారన భోగట్టాగాని, తలపెట్టేవారి ఆచూకీగాని అందించే పని వాళ్ళకు ప్రత్యేక పారితోషికం యిచ్చి గౌరవిస్తుంది హోటలు యాజమాన్యం.

కార్లో తిరిగే హరి, హోటలు పనివాడయిన తనతో కల్పించుకుని స్నేహం చెయ్యబోయిన మొదటి రోజునే, లక్ష్మణరావుకు అనుమానం వచ్చింది.

తన యజమానులకు హరి విషయం చెప్పాడు. ఆ రోజున రిసెప్షన్ వద్ద అల్లరిచేసిన వ్యక్తేమోనని అడిగారు. హరి గుర్తులు చెప్పాడు లక్ష్మణరావు.

స్నేహం బాగా పెరుగనిచ్చి, హారి మనస్సులోని ఉద్దేశాల్ని వెలికి రాబట్టమన్నారు.

అందుకే, ప్రియోగురించి చెడ్డగా చెప్పి, హారిలో చెలరేగిన భావాల్ని లోతుగా తరచి చూశాడు లక్ష్మణరావు.

సాధారణంగా ప్రియోమీద మగాళ్ళకుండే భావావేశానికి భిన్నమైనదేదో హారిలో వుందని లక్ష్మణరావు గ్రహించాడు.

ప్రియోను చూడ్డానికి హోటలుకువస్తే, ఆమెను సమీపం నుంచి, సన్నిహిత కోణాల్లో చూసే అవకాశం కల్పిస్తానని హారిని ఊరించాడు.

హోటలుకు హారి రాగానే హోటలు రౌడీలచేత కొట్టించాడు.

7

హోటలు గూండాలు కొట్టిన దెబ్బల నొప్పి తగ్గడానికి వారంరోజులు పట్టింది హారికి.

మంచాన్నబడ్డ ఆ కొద్ది రోజులూ ప్రియోమీద తను తీసుకోవలసిన ప్రతీకారం గురించే ఆలోచించాడు.

ఇంతవరకూ తను ప్రియోను కలుసుకోలేకపోయాడు. అసలు, ఆమె ఎలాగుంటుందో తనకు తెలీదు, వెధవది! హోటల్లో పనిచేసే ఒక డాన్సింగ్ గర్ల్ గురించి తెలుసుకోలేకపోయాడు.

తన అసమర్థతను తిట్టుకున్నాడు కసిగా.

ఒక్కసారంటే, ఒక్కసారి ప్రియో తనకు కనిపిస్తే చాలు. తన పని పూర్తిచేసుకుంటాడు.

అయితే, ఆమెను కలుసుకోవడం ఎలా?

తీవ్రంగా ఆలోచించాడు.

చాలాసార్లు హోటలుముందు ,జట్లుజట్లుగా లోనికివెళ్తున్న అమ్మాయిల్ని చూశాడు. వారిలో ఒకామె తప్పక ప్రియో

అయ్యుంటుంది.

వాడ్నీ, వీడ్నీ ప్రియోని చూపించమని, బ్రతిమాలుకోవ డానికి బదులు, తిన్నగా వెళ్ళి, ఆ అమ్మాయిల్నే అడిగేస్తే?

అడిగేస్తే ఫరవాలేదు కాని, అంతసులువుగా తమలో ప్రియో ఎవరో చెప్పకపోవచ్చు!

అన్ని వివరాలు కనుక్కున్నాకగాని, తమలో ప్రియో ఎవరో చెప్పడానికి నిరాకరించవచ్చు!

అటువంటి పరిస్థితి రాకూడదు! తను యీసారి రిస్కు తీసుకోదలుచుకోలేదు.

అయితే ఏంచెయ్యాలి?

కాసేపు ఆలోచించినమీదట, ఓ చక్కని ఊహతట్టింది.

తనకు ప్రియో తెలిసినట్టుగా, వెనకనుంచి 'మిస్ ప్రియో' అని పిలిస్తే, ప్రియో పేరున్న అమ్మాయి చప్పున వెనక్కి తిరిగి పలుకుతుంది.

దాంతో తను ప్రియోను గుర్తించే వ్యవహారం బహు తేలి కయిపోతుంది.

అక్కడికక్కడే ఆమెను క్షణం ఆలస్యం చెయ్యకుండా కాల్చిచంపెయ్యాలి.

తన ఆశయం అలాగ నెరవేరుతుంది.

రాత్రి ఎనిమిదిగంటలవుతుండగా, నీటుగా డ్రెస్ చేసు కుని, హోటలుముందు కార్లాగే స్థలానికి కాస్త దూరంగా తన కారాపి కూచున్నాడు హరి.

తొమ్మిది అవుతుండగా, జనం రావడం ఎక్కువయ్యింది. ఎప్పటిలా వచ్చే అమ్మాయిలున్న కారు రాకకోసం ఎదురు చూస్తున్నాడు.

చాలాసేపటివరకూ, అలాంటి కారేమీ అగపడలేదు. తను రాకముందే, అమ్మాయిలకారు వచ్చేసిందేమోనని, అను మానం వచ్చిం దతడికి.

నిరాశతో నలిగిపోతున్న సమయంలో, ఓ కారొచ్చి హోటలు ముందాగింది.

అందులోంచి అయిదుగురు అమ్మాయిలు దిగారు.

వాళ్ళ వాలకం బట్టి, డాన్సింగ్ గర్ల్స్ అని పోల్చుకున్నాడు హరి.

వాళ్ళల్లో వాళ్ళు కిచకిచమాట్లాడుకుంటూ, మధ్యమధ్య కిసుక్కున నవ్వుకుంటూ, హోటలు ద్వారంవైపు తాపీగా నడుచుకుంటూ పోసాగారు.

వాళ్ళను చూడగానే హరి గుండెలు ఆనందోద్రేకంలో కొట్టుకోసాగాయి.

తన ఆశయం నెరవేరబోతోంది! ప్రియోను హతమార్చే తరుణం వచ్చింది!

నెమ్మదిగా కార్లోంచి బయటకు వచ్చాడు. కోటుజేబు ఓసారి తడిమి చూసుకున్నాడు. లోడ్ చేసిన పిస్టలు తగిలింది బరువుగా.

అమ్మాయిల్ని ద్వారంవరకు వెళ్ళనివ్వదలుచుకున్నాడు.

అమ్మాయిలు నడుస్తున్నారు.

వారిప్పుడు హోటలు ద్వారానికి అయిదారు గజాల దూరంలో వున్నారు.

ఈ లోకాన్నే మర్చిపోయి, దేనిగురించో చర్చించుకుంటున్నారు తమలో తాము.

"మిస్ ప్రియో!"

పిలిచాడు హరి.

ఎవరూ పలకలేదు.

"మిస్ ప్రియో!"

మళ్ళా పిలిచాడు.

ఈసారికూడా ఎవరూ పలకలేదు. తమ ధోరణిలో తాము ఉన్నారు.

నిరుత్సాహం తొంగిచూసింది అతడిలో.

ఇంకో రెండుమూడు నిముషాల్లో వాళ్ళు లోనికి వెళ్ళిపోతారు. ఈ అవకాశం మళ్ళా దొరుకుతుందో? లేదో?

కొంపదీసి, వాళ్ళల్లో ప్రియో లేదేమో? అయినా, ఇంకోసారి, ప్రయత్నిస్తే ఏంపోయింది? అనుకున్నాడు.

"మిస్ ప్రియో!"

మూడోసారి పిలిచాడు.

ఈసారి మాట విన్పడినట్టుంది. ఒక అమ్మాయి వెనక్కి తిరిగి చూసింది. మిగతా అమ్మాయిలుకూడా, ఆ తరువాత వెనక్కి చూశారు.

ప్రియో ఎవరో తనకు తెలిసింది చివరికి.

క్షణంకూడా ఆలస్యం చెయ్యకుండా, జేబులోంచి పిస్టలు తీసి, మొదట తిరిగి చూసిన అమ్మాయివైపు గురిచూసి కాల్చాడు.

గుండు ఆమెను అందుకుంది. ఆ అమ్మాయి నేల కూలిపోయింది, గుండెపట్టుకుని. మిగతా అమ్మాయిలు భీతిల్లారు.

త్వరత్వరగా పరుగెత్తి, అందుబాటయిన స్థలాల్లో దాక్కున్నారు.

అయిదు నిముషాల్లో, ఆ ప్రదేశం అంతా గంద్రగోళంగా మారిపోయింది.

ఏమిటి జరిగిందో, జరగబోతోందో, ఎవరికి తెలియలేదు. తెలిసిందల్లా, ఎవరో, ఎవర్నో, పిస్టలుతో కాల్చిచంపారు.

ఎందుకు? ఏ ఉద్దేశంతో? కొంపదీసి, వాడో మేనియాక్ కాదుకదా?

అంతే!

ఒకర్నొకరు, గుద్దుకుంటూ, దాక్కోవడానికి స్థలాలు వెతుక్కుంటూ పరుగులు తీయసాగారు.

ఈ లోపున ఎవరో వెనుకనుంచి వారిమీద దుముకి,

బంధించడానికి ప్రయత్నించారు. కాని, హారి అతనికి పట్టుబడలేదు. పరుగులుతీస్తున్న జనంలో కలిసిపోయాడు.

ఆదేసమయంలో, యింకొకరు, "మిస్ రీటాను హాత్య చేశాడు. హంతకుడ్ని పట్టుకోండి. పట్టుకోండి" అని అరిచారు హారి పారిపోతున్న దిక్కువైపు చేయిచూపిస్తూ.

ఆ మాటలు హారి చెవుల్లో పడ్డాయి. పరుగెడుతున్నాడన్నమాటే గాని, అతని హృదయం దిగులుతో బరువెక్కిపోయింది.

ఎంత పనయిపోయింది! అమాయకురాలెవరో ప్రాణం పోగొట్టుకుంది! ఈసారికూడా, ప్రియో తననుంచి తప్పించుకుంది.

రీటా గురించి ఎంతో విచారించాడు.

కాని, వెంటనే గుండె దిటవు చేసుకొన్నాడు. ప్రియోను నాశనం చేసేంతవరకూ తను బ్రతికుండాలి.

అందుకయినా, తను తప్పించుకుని, పోలీసుల చేతుల్లో పడకుండా పారిపోవాలి.

శక్తంతా కూడగట్టుకుని పరుగుదీశాడు. ఒక్కదూకు దూకాడు తన కార్లోకి.

కారును స్టార్టుచేసి, ముందుకు దూకించాడు అతివేగంగా.

ఇంకో కారేదీ తనను వెంటాడటంలేదని నిర్ధారణ చేసుకునేంతవరకూ, సందులూ, గొందులూ త్రిప్పి, చివరకు ఇంటి త్రోవ పట్టించాడు.

8

అప్పటికి ఆరు పెగ్గుల బ్రాందీ త్రాగింది ప్రియో. కాని, ఆమె గుండెల్లో వణుకు యింకా తగ్గలేదు.

ఆవాళ రాత్రి తన డాన్సింగ్ అయిటమ్ వుంది. రీటా చనిపోవటంవల్ల, ఆవాల్టి కార్యక్రమం అంతా రద్దయి

పోయింది. ఒకవేళ ఉన్నా, తను దాన్ని చేయగలిగుండేది కాదు.

కాల్చేముందు, హంతకుడు మూడుసార్లు తన పేరు పిలిచాడట.

తమలో ప్రియో లేకుండా, ప్రియో అంటూ అదేపనిగా పిలుస్తున్న దెవరా అని కుతూహలంగా వెనక్కి తిరిగింది మిస్ రీటా.

వెనక్కి తిరిగింది కాబట్టి, రీటాయే తాననుకుని హంతకుడు పిస్టలు పేల్చాడు. ప్రాణాలు వదులుతూ రీటా చెప్పిందంతా.

తను కూడా వారితో ఆ రోజు షాపింగ్ కు వెళ్ళాల్సిందే. తప్పకరమ్మని తనను చాలా పట్టుబట్టారుకూడా.

ఎందుకో తనకు వెళ్ళాలనిపించలేదు.

తను వాళ్ళమధ్య వుంటే, తనను పేరు పెట్టి పిలవగానే, తను వెంటనే పలికివుండేది. హంతకుడు తన ప్రాణాలు తీసివుండేవాడు.

ఆ మెగుండెలు ఇంకా జోరుగా కొట్టుకోసాగాయి. ఇంకో పెగ్గు బ్రాందీ గొంతులో పోసుకుంది.

పోలీసులు వచ్చారు. మొక్కుబడిగా కొన్ని ప్రశ్నలు వేశారు. జవాబులు ఇచ్చింది.

"మీ కెవరయినా విరోధులున్నారా?" అని అడిగారు.

"ఉన్నారనీ చెప్పకోవచ్చు. లేరనీ చెప్పకోవచ్చు!" అని జవాబిచ్చింది.

"అలా జవాబిస్తే చిరాకుల్లో పడ్తారు. విరోధులు లేరని చెప్పండి. రిపోర్టులోకూడా అలా గేరాసుకుంటాం" అన్నాడు దర్యాప్తు జరిపిస్తున్న ఇన్ స్పెక్టరు.

ఇంకా, యేవేవో ప్రశ్నలు అతడడగబోతుంటే, "నా మనస్సు బాగాలేదు. రేపు రండి అంతగా కావలిస్తే" అని తను అంటే, మారు మాటాడకుండా వెళ్ళిపోయాడు ఇన

స్పెక్టరు.

తన హోటల్ని ధిక్కరించి, అతడు ఒక్కక్షణం నిలవ లేడు. అతని పై అధికారులువస్తే, ఖుషీచేసి పంపేది, తనూ తన హోటలే.

నిజానికి పోలీసుడిపార్టుమెంటంతా తన పక్షం ఉంటుంది. తనకు సర్వవేళల్లో, రక్షణ ఇవ్వడానికి వెనుకాడరు. కాని, ఆపద యెటునుంచి, యెలా ముంచుకు వస్తుందో?

తనని చంపడానికి పూనుకొన్నవ్యక్తి యెవరో తనకు తెలీదు. రీటాని కాల్చినపుడు కొందరతన్ని చూశారుగాని, స్పష్టంగా గుర్తుపెట్టుకోలేకపోయారు, రాత్రిపూట కావడం వలన.

నల్లకళ్ళద్దాలు పెట్టుకుని, హేటు బాగా ముందుకు లాగి పెట్టుకున్నాడట.

ఈ మధ్య ఒకాయన, తనపేరు చెప్పకుండా 'ప్రియాతో మాట్లాడాలి' అన్నాడట. కారణం చెప్పమంటే, ఆమె తోనే తప్ప, ఇంకెవరితోనూ చెప్పనన్నాడట.

తలబిరుసుగా మాట్లాడుతున్నాడు. అల్లరి పెట్టడానికి వచ్చాడేమోనని, సెక్యూరిటీ వాళ్ళతో చెప్పి, అతడ్ని బయటకు పంపేసింది రిసెప్షనిస్టు. అతడే, పనివాడు లక్ష్మణ రావుతో స్నేహంచేసి, తను యెక్కడుంటున్నదీ వివరాలు అడిగాడట.

కాని, అతనే, రీటాను హత్యచేశాడనడానికి ఆధారాలు లేవు. పైగా, హోటల్లో అల్లర్లు మామూలే. అందుకేగా సెక్యూరిటీ స్టాఫ్‌ను పోషిస్తున్నది హోటలు.

యేది యేమయినప్పటికీ, తన ప్రాణాలకోసం ఒక హంతకుడు వెంటాడుతున్నాడన్నది ఖాయం!

ప్రతి క్షణం పోలీసులు తనను రక్షిస్తారన్నది అసంభవం! తన జాగ్రత్తలో తనువుండాలి. ఎంతో అవసరమయితే తప్ప

హోటలు దాటి బయటకు వెళ్ళకూడదు.

వీలయినంతవరకూ, పనివాళ్ళను పంపించి పనులు చేయించు కోవాలి.

అయినా, అంతటి నిరాశలోనూ, ఒక ఆశా రేఖ!

తనెలాగుంటుందో హంతకుడికి తెలియదు. తనను చంపి వేశానన్న భ్రాంతిలో అతనువుంటే, తను బ్రతికిపోయినట్టే.

తన ఆలోచనలు కట్టిపెట్టి నిద్ర తెచ్చుకోవడానికి ప్రయత్నించింది ప్రియా. కాని, లాభం లేకపోయింది. తెల్లవారు ఝామున యెప్పుడో చిన్న కునుకు పట్టింది.

9

ఊర్లోకి మంచి ఇంగ్లీషు సినిమా వచ్చింది. చూడాలని యెంతో ఉబలాటంగా వుంది ప్రియాకు.

అదీగాకుండా నెల రోజుల్నుండీ, హోటలు గేటుదాటి రోడ్డుముఖం చూసి యెరుగదేమో, తెగబోరుకొడుతోంది.

సినిమాకి వెళ్ళాలని నిశ్చయించుకుంది.

సినిమాహాలుకు ఫోనుచేసి, రెండో ఆటకు ఒకే ఒక్క టిక్కెట్టు రిజర్వు చేసుకొంది. సినిమా చూడ్డానికి తను వెళ్తున్నట్టు యెవరికీ తెలియడం ఇష్టంలేదామెకు. ఓ మాటగా మాత్రం మేనేజరుతో చెప్పింది.

"సెక్యూరిటీస్టాఫ్‌ను తీసుకెళ్ళగూడదూ?" అడిగాడు.

"ఆ హడావుడే నా కిష్టంలేదు. సడి చప్పుడూ చెయ్యకుండా, వెళ్ళి వచ్చేద్దామనుకుంటున్నాను" అని ప్రియా చెప్పగానే, "మీయిష్టం" అని వూరుకున్నాడు మేనేజరు.

టిక్కెట్టు రిజర్వు చేసుకున్నప్పుడే, అసలు ఆట ఎన్ని గంటలకు ఆరంభమవుతుందో కనుక్కుంది.

పావు తక్కువ పది అవుతుండగా, నిశ్శబ్దంగా హాలులోకి వెళ్ళి కూచుంది.

తనసీటు యిద్దరు మగవాళ్ళమధ్య పడినా, ఇబ్బంది అనుకోకుండా కూచుంది.

అప్పుడే ఆట ప్రారంభమయింది. తను పడుతున్న మానసిక యాతనంతా మరచిపోయి, సినిమా కథలో లీనమయిపోయింది ప్రియా.

ఇంటర్వెల్ అయింది. లైట్లు వెలగడంతో ప్రియాకి కుడివైపునున్న వ్యక్తి ఆమెవైపు చూశాడు. ఆమెను చూడగానే, చిరునవ్వు నవ్వి, "హలో! మిస్ ప్రియా!" అని శాస్త గట్టిగానే పలకరించాడు.

సరిగ్గా ఆమెకు వెనుక వరుసలో కూచున్న హరి ఆ మాటలు వినగానే త్రుళ్ళిపడ్డాడు. అదృష్టం ఎగిరివచ్చి తన వొళ్ళో వాలిందనుకున్నాడు.

జంతువు వెతుక్కుని వెతుక్కునివచ్చి వల్లో పడినట్లయింది.

ఒక్క వుదుటున ముందుకువంగి ఆమె మెడమీద చేతులు బిగించి, "మిస్ ప్రియా! యింకనన్ను తప్పించుకోలేవు" అన్నాడు కర్కశంగా.

అంతే!

ప్రియా కెవ్వన కేకవేసి, తన మెడను చుట్టేసిన అతని చేతుల్ని ఒక్కదెబ్బతో విసిరికొట్టేసింది.

జనంలోకి పరుగెత్తింది.

అప్పుడే లేచి, బయటకు వెళ్ళబోతున్న ప్రేక్షకులు, ఆగిపోయి నిలుచుని, విచిత్రంగా చూడసాగారు, పరుగెత్తుతున్న ఆ యిద్దరివైపు.

ప్రియా యించుమించు పిచ్చిదానిలా అయిపోయింది. ఏ హంతకుడి హస్తాల్లోంచి తనిన్నాళ్లూ తప్పించుకోవాలని, హోటలు బయటకు రాకుండా గడిపిందో, ఆ వ్యక్తి చేతులకే తిన్నగా వచ్చి దొరికిపోయింది.

యెటు వెళ్తోందో, ఆమెకే తెలియడం లేదు. దేగ పట్టు

తప్పించుకోవాలని పారిపోతున్న కోడిపిల్లలా జనంలోంచి ముందుకు దూసుకుపోతోంది.

"ఇవాళ నన్ను తప్పించుకో లేవు. ఎటుపోయినా, నిన్ను పట్టుకుని తీరతాను."

అంటూ ఆమె వెనుక పరుగెడుతున్నాడు హరి.

ముందు ప్రియో, ఆ వెనుక హరి, తమ మీదకు వచ్చిపడి, తోసుకుని వెళ్ళిపోతుంటే, ఆడవాళ్ళు కెవ్వున కేకలు వేస్తున్నారు.

"ఏమిటీ న్యూసెన్సు" అంటూ మగాళ్లు బయటకు చిరాకు కనపరిచినా, ఆమె పరిగెడుతోంటే, బరువుగా ఊగి పడుతున్న ఆమె వక్షాలవైపు ఆశగా చూస్తూ, ఆనందిస్తున్నారు.

ప్రియో, యెలాగయితేనేం, జనాన్ని అడ్డు చేసుకుని, హరికి అందకుండా బయటకు వచ్చి, తన కార్లోకి దూకింది. దూకడమే తడవుగా స్టార్టు చేసింది. ముందుకు ఉరికించింది.

ప్రియో కారు గేటుదాటి పోతుంటే, అప్పుడు చూశాడు హరి వెలుపలికి వచ్చి.

హరి కూడా, తన కార్లోకి దూకి, ఆమె వెనుక పరుగెత్తించ సాగాడు.

రోడ్డుమీద యేం జరిగినా లక్ష్యపెట్టే స్థితిలో లేరు యిద్దరూ.

ఎన్ని బళ్ళకు డాష్ యిచ్చారో, వారికే తెలీదు.

ప్రియో కళ్ళు రియర్ వ్యూ మిర్రర్ మీదే వున్నాయి. హరి దృష్టి, ముందుకు జారిపోతున్న ప్రియో కారు మీదే వుంది.

కారు యెంత వేగంగా నడిపినా, హరి ఆమెను అందుకో లేకపోయాడు.

ఆమె హోటలు చేరుకొంది సురక్షితంగా.

10

సినిమా హాల్లో హరి తనని చూసి వెంటాడిన రోజునుండీ, ప్రియా పూర్తిగా హోటలు బయటికి రావడం మానేసింది.

వెళ్ళక వెళ్ళక, నెలరోజుల తర్వాత సినిమాకి వెళితే, ఆ రోజే అతను కూడా సినిమాకు రావాలా? వచ్చినా, తను కూచున్న క్లాసులో, తన వెనుక వరుసలో, కూచోవాలా?

ఇంత జరిగినా, ప్రక్కనున్నాయన తనని పలకరించకుండా ఉండి ఉంటే, హంతకుడు తనని గుర్తు పట్టి ఉండే వాడు కాదు. హాయిగా సినిమా చూసి వచ్చేసి ఉండేది.

ఆ రోజు ఆ సంఘటన తలంపుకు వచ్చిన ప్రతీసారీ, ప్రియా గుండెల్లో వణుకు కలగక మానలేదు.

ఆ రోజు వరకూ, తనను హంతకుడు చూల్లేదు, తనను గుర్తుపట్టలేదు అన్న తృప్తి ఉండేది. కాని, అది కాస్తా ఎగిరి పోయింది.

ఆ విషయం గుర్తుకు వచ్చినప్పుడల్లా, ప్రియా మనస్సు అంతులేని దిగులుతో బరువెక్కిపోతోంది.

అయితే, అతన్ని తనుకూడా చూసింది. అతన్ని ఇప్పుడు తను గుర్తు పట్టగలదు.

యెప్పుడో ఒకప్పుడు, హఠాత్తుగా హంతకుడు మీద పడతాడేమో నన్న భయం యిప్పుడు తొలగిపోయింది. ఆ వ్యక్తిని చూడగానే, తన జాగ్రత్తలో తను ఉండగలదు.

మనస్సుని ముట్టడించిన ఆలోచనల్ని తరిమికొట్టి, లైటు తీసేసి, మంచం మీద పడుకుని నిద్ర తెచ్చుకోవడానికి గట్టి ప్రయత్నం చేసింది.

ఫలితం లేకపోయింది.

మంచం మీంచి లేచి, లైటు వేసింది. బజ్జర్ నొక్కింది. ఓ పనివాడు ప్రత్యక్షమయ్యాడు.

"జాన్ని పిలు."

పనివాడు తలూపి వెళ్ళాడు.

నిద్రతో బరువెక్కి మూసుకు పోతున్న కళ్ళతోటి, అదే పనిగా ఆవలింతలతో సతమత మవుతూ, ప్రియో గదిలోకి వచ్చాడు జాన్. తొందరగా వేసుకోవడంవల్ల, అతని వొంటి మీది బట్టలు అస్తవ్యస్తంగా వున్నాయి.

"అదృష్టవంతుడివి జాన్."

తను చూపిన సోఫాలో కూచున్న జాన్‌తో అంది ప్రియో.

"యేం? అలాగంటున్నావ్!"

కళ్ళు నులుముకుని, నిద్రను తరిమేయాలని ప్రయత్నిస్తూ అన్నాడు జాన్.

"పీకలదాకా తింటావ్. ఒళ్లు తెలియకుండా నిద్రపోతావు."

"ఇది చెప్పడానికా, నిద్ర లేపావ్?"

తన నిద్ర చెడగొట్టిందన్న ఉక్రోషం ఉంది జాన్ మాటల్లో.

"యెంత గింజుకున్నా, నిద్ర రావడం లేదు జాన్. ఆరు పెగ్గులు బ్రాందీ బిగించాను. లాభం లేక పోయింది. కాస్త కబుర్లు చెప్తా వేమోనని పిలిపించాను."

అంది ప్రియో, వెనుకనున్న తలగడ దొంతర్ల మీద ఒరిగి పోతూ.

ఆమె అలా కూచోవడంతో, ఆమె నైట్ గౌను చీలి, నునుపుగా, మస్తుగా పెరిగిన తొడలు జాన్‌కి ఊరిస్తూ దర్శన మిచ్చాయి.

జాన్ నిద్ర దెబ్బతో యెగిరి పోయింది. మెరుస్తున్న కళ్ళతో, ఆమె తొడల నిగనిగల వైపు మతిపోయినట్లుగా చూస్తూ ఉండిపోయాడు.

అతని కళ్ళల్లోని పశువాంఛ అర్థం చేసుకొంది ప్రియో, "ఇడియట్! వెధవాలోచనలు కట్టిపెట్టు. నాకు చాలా చిరాగ్గా వుంది."

అరిచింది ప్రియో కోపంగా.

జాన్ మామ్మూలు మనిషయ్యాడు. మళ్లా, అతడికి ఆవలింతలు, కళ్లు బరువుగా మూతబడడాలు ఆరంభమయ్యాయి.

"తిండీ, సెక్సూ తప్ప నీవు యింకోటి అర్థం కాదనుకుంటాను."

అంది విసుగ్గా. కాని, నడుంకు దిగువున చీలిపోయిన నైట్ గౌను సరిచేసుకోలేదు.

"అందుకు కాపోతే, యింకెందుకు బ్రతుకుతున్నది?"

నసిగాడు జాన్.

"అవి తప్పితే, బ్రతుక్కి యింకో పరమావధి లేదా?"

జాన్ అభిప్రాయాల మీద చిరాకంతా ఆ మాటల్లో జొప్పించింది ప్రియో.

"నువ్వు లైఫ్ మాగజైన్ చదువుతావు కదూ?"

"అవును. కాని, అదిప్పుడు రావడం లేదు."

"నాలుగేళ్ళ క్రితం ఓ వ్యాసం పడింది. చదివావా?"

"యేంటది?"

"మనిషి యెక్కువకాలం బ్రతకాలంటే, సెక్స ఆట ఉండాలి నిత్యమూ అని."

"వాడెవడో నీలాంటి మదపిచ్చి వాడిలాగే ఉన్నాడు."

"నువ్వెవరు చెబితే నమ్ముతావు?"

"ఒక సైంటిస్టు చెబితే."

"ఇద్దరు ముగ్గురు సైంటిస్టులు చెప్పిన విషయాల సమ్మేళనం అది."

"నిజంగా!"

"ఒట్టు."

"నీ ఒట్టు నమ్మేదెవడు లెద్దూ!"

"నిన్ను నమ్మించాలంటే యేం చెయ్యమంటావో నువ్వే చెప్పు."

ప్రియో మాటాడలేదు. పందెం గుర్రంలా అవుపిస్తున్న జాన్ వైపు చూస్తూ కూర్చుంది.

నిత్యమూ, శరీర పరిశ్రమ చేస్తున్న వాడి శరీరంలా వుంటుంది జాన్ శరీరం. అందంగా ఒంపులు తీరిన కండలతో, ఆరోగ్యంతో నిగనిగలాడుతూ ఉంటుంది.

కాని, జాన్ యెన్నడూ కసరత్తు చేస్తున్నట్టు అవుపించదు. గొంతులో వేలు పెడితే, తగిలేలాగు తినేస్తాడు. రాత్రికి ఆడుకోవడానికి, డాన్సింగ్ గర్ల్సులో యెవర్నో ఒకర్ని తీసుకుపోయి, రెండు మూడు గంటలు గడుపుతాడు గదిలో.

ఆ తరువాత, మూడవ ప్రపంచ యుద్ధం వచ్చినా లేవకుండా నిద్రపోతాడు.

"ఇప్పుడు నువ్వున్నావు. వాడెవడో నిన్ను చంపుతాడన్న భయంవల్ల నీకు నిద్ర రావడంలేదు. డ్రింకు తీసుకున్నావు నిద్రవస్తుందని. కాని, లాభంలేకపోయింది. ఎందుచేత? నీ నరాలమీద డ్రింకు పనిచేసి వాటిని ఇంకా వుద్రేకపరుస్తోంది. నీకు నిద్ర ఇంకా దూరమైపోతుందంటే ఆశ్చర్యమేముంది?"

"అయితే, యేమంటావ్? నిన్నిప్పుడు నా ప్రక్కలోకి రానివ్వమంటావ్?"

"అదుగో! అందుకే నాకు ఒళ్ళు మండుతుంది. ఇంతవరకూ మిస్ క్లియోతో తృప్తిదీరా ఆడుకొన్నాను. మళ్ళా రేపటివరకూ, నాకా అవసరం లేదు. అవతలి వాళ్ళు కావాలనుకుంటే తప్పు."

"సరేలే! నీ పిచ్చి వేదాంతం గురించి మాట్లాడు."

"నీ నరాలకు విశ్రాంతి కావాలి. అందుకు బాగా వాటిని అలవగొట్టాలి. అందుకు ప్రేమకలాపానికి మించిన మందు లేదు."

"అయితే, నువ్వెళ్ళొచ్చు."

"మిస్ ప్రియో! నన్ను కావాలనే పిలిచావనుకుని, ఎంతో ఆశతో వచ్చాను. డబ్బిచ్చేవాళ్ళు తప్ప ఇంకెవరూ నీకు ఆనరు."

అంటూ లేచి వెళ్ళిపోయాడు జాన్ కోపంగా.

జాన్ వెళ్ళిపోతూ, మూసిన తలుపువైపు చూస్తూ ఆలోచనల్లో పడింది ప్రియో.

సెక్స్, తిండి తప్ప ఇంకో విషయం ఆ తలలోకి జొరబడదా? జాన్ గురించి అనుకుంటోంది.

లైటు ఆర్పేసి, మళ్ళా నిద్రపోవడానికి ప్రయత్నించింది. యీసారి సఫలీకృతురాలయింది.

మెల్ల మెల్లగా చీకటి లోయల్లోకి జారిపోతోంది. నరాల్లో మొండిగా వుండిపోయిన 'టెన్షన్' నెమ్మదిగా తప్పుకుంటోంది. ఒళ్లు తేలిగ్గా అయిపోతోంది.

"క్లిక్."

ఎవరో తలుపు తెరిచినట్టు చప్పుడు!

ఎవరది? యెందుకు?

మళ్ళా నరాల్లో టెన్షన్ రెచ్చుతోంది.

'ఛ! ఛ! ఆలోచనలు కట్టిపెట్టి నిద్రపోవడానికి ప్రయత్నించాలి. ఎవరో తమగది తెరుచుకుని వెళ్ళడమో, లోనికి రావడమో చేస్తున్నారు. అదేమిటి? ఇదేమిటి? అనవసరంగా బుర్ర పాడుచేసుకోకూడదు.'

అనుకుంటోంది ప్రియో.

మళ్ళా చిక్కని చీకటి పొరల దొంతర్ల దిగువకు వెళ్ళిపోతోంది ఆమె.

అబ్బా! నాలుగు రోజులకు పైగా అయింది హాయిగా నిద్రపోయి. కమ్మని నిద్ర!!!

"క్లిక్."

మళ్ళీ శబ్దం వింది.

అదే శబ్దం!

లాభంలేదు. నిద్రపోతూ ఊరుకోకూడదు. లేచి అదేమిటో కనుక్కోవాలి.

టక్కున మెలకువ వచ్చిందామెకు.

లేచి, బెడ్ లైటు వేయబోతూ, యధాలాపంగా తలుపు వైపు చూసింది.

అక్కడేమీ లేదుగాని, దాని ప్రక్కగా ఉన్న కిటికీ గ్లాసుమీద యెవరిదో మనిషి నీడ!!

ప్రియో గుండెలు గుభేలు మన్నాయి. లైటు వేయలేక పోయింది.

యెవరా వ్యక్తి?

హంతకుడేమో? ఆమెకు ముచ్చెమటలు పోయసాగాయి.

తలుపు తీసి చూసి, యెవరో కనుక్కుంటేనో?

లేచి, తలుపు దగ్గరకు నడిచింది.

కాని, తలుపు తెరవడానికి ధైర్యం చాలలేదు. అయితే, ఏంచేయాలి తను?

సెక్యూరిటీని పిలవాలా? ఈ అర్ధరాత్రి అందరూ ఎక్కడో తప్పతాగి పడుకునుంటారు. పైగా—

అలాచేస్తే, తనెక్కడుందో చాటుకున్నట్టు అవుతుంది. అలా చెయ్యడానికి వీలులేదు.

చప్పుడు చెయ్యకుండా, అక్కడ్నుంచి జారుకుని, తెల్లవారేవరకూ, సముద్రపొడ్డున, ఇసుక దిబ్బల్లో గడపడమే మంచిది అనుకొంది.

బాత్ రూంలోకి ప్రవేశించింది. ప్రక్కగదినీ, తనున్న గదినీ, వేరుపరుస్తూ, ఒకచిన్న తలుపుంది. దాని బోల్టు తన గదివైపు ఉంది. దాన్ని తీసింది. అవతలవాళ్ళు బోల్టు వెయ్యకపోవడంవల్ల, సులువుగా తలుపు తెరుచుకుంది.

ఆ గదిలో పడుకున్న వ్యక్తి యెవరోగాని, మత్తుగా నిద్ర పోతున్నాడు గుర్రుపెట్టి.

గదిలో నిలుచుని, కిటికీగ్లాసు తలుపులవైపు చూసింది. ఆ మనిషి నీడ యీసారి యిటు కదిలి వచ్చింది.

డోర్ నాబ్ మీద ఆ వ్యక్తి వచ్చి చెయ్యి వేసేలోపున రెండోవైపు బాత్ రూంలోకి పరుగెత్తింది.

బోల్టు తీసింది. అవతల గదివాళ్లు బోల్టు వెయ్యలేదు లాగుంది. తలుపులు తెరుచుకున్నాయి కష్టంలేకుండా.

ఆ గదిలో వున్నవాళ్లు, భార్యాభర్తలు కాబోలు, అర్ధ రాత్రి ఆటలో మునిగివున్నారు.

తమ గదిలో చప్పుడు కాగానే, బెదిరిపోయిన కుక్కల మిథునంలాగు వారిద్దరూ మంచంమీంచి దిగువకు దూకి తమ బట్టలకోసం పరుగెత్తారు.

వాళ్ళ భయాందోళనలు చూస్తుంటే. వాళ్లు భార్యా భర్తలు కారని, ప్రేయసీ ప్రియులని తెలుసుకుంది ప్రియో

"గాభరాపడకండి! మీ పని మీరు కానివ్వండి."

గుసగుసలాడింది ప్రియో.

వాళ్ళ ఆరాటం తగ్గింది అంతటితో. మంచం వద్దకు చేరు కున్నారు మళ్ళా.

ప్రియో మళ్లా ఎదురుగావున్న బాత్ రూంకు పరుగెత్తింది.

ఆ వ్యక్తి ప్రతి గదిలోకి వచ్చి యేంచేస్తున్నట్టు? తెలుసు కోవాలనిపించింది ఆమెకు.

బాత్ రూంలో ఆగి, గదిలోని చప్పుళ్లు వినసాగింది.

ఆ వ్యక్తి తలుపు తెరిచినట్టున్నాడు. క్లిక్ మన్న శబ్దం విన్పడింది.

తను గదిలో జొరబడగానే, ఆత్రంగా లేచిపోయిన స్త్రీ పురుషులు ఆ వ్యక్తిని చూడగానే మళ్ళీ ఆత్రుత చెందారు. కాసేపయాక,

"నా గదనుకున్నాను. ఐ యామ్ వెరీసారీ" అంటూ తలుపు మళ్ళా దగ్గరగా వేసిన చప్పుడు విన్పించింది.

ప్రతిగదీ, యిలాగే పరీక్షించుకు వస్తున్నాడు. అతడు హంతకుడు కావచ్చునన్నది ఆమెకు రూఢి అయిపోయింది. అతను తనకోసమే వెతుకుతున్నాడు ఏ గదిలోనైనా కని పించవచ్చునని తలుపు తెరచినవాళ్లు వేరేవాళ్ళు కావడంతో 'సారీ' చెప్పి తప్పుకుంటున్నాడు.

మరి, ముందుకుపోకుండా, మళ్ళీ తనగదికి వెళ్ళిపోతే!... అనుకుంది.

సముద్రపొడ్డుకు పోవాలన్న తన మనస్సు మార్చుకుంది. వచ్చిన మార్గాన్నే, తన గది చేరుకుంది.

తన గదిలో అడుగు పెట్టగానే, ఆమె ఆలోచనలు ఇంకో ధోరణిలో సాగాయి.

మళ్ళా అతడు యిటువైపువచ్చి, తనకు అనుమానం వున్న దులన్నీ మళ్ళీ పరీక్షిస్తే?

అవును! అతను అలా చేస్తే తను దొరికిపోయే అవకాశం వుంది.

అతను అలా ముందుకు పోతున్నప్పుడే, తను క్రింది గదు ల్లోకి వెళ్లిపోయి, అక్కడ్నుంచి సముద్రపొడ్డుకు చేరే ప్రయత్నం చెయ్యాలి!

అతిజాగ్రత్తగా తలుపు తెరిచింది. దడదడలాడిపోతున్న గుండెలతో ఆ వ్యక్తి నిలుచున్న కారిడార్‌లోకి చూసింది.

ఆ వ్యక్తి ఓ గదిముందు నిలుచున్నాడు.

ఆ వ్యక్తిని ఇప్పుడు పోల్చుకుంది. తన భయం అర్ధ రహితం కాదనుకుంది ప్రియా.

సినిమాహాల్లో తనమీదకు దూకిన హంతకుడే అతడు.

కాళ్ళ క్రింద నేల ప్రక్కకు జరిగిపోయి, అక్కడే అలా అలా భూమిలోకి క్రుంగిపోతున్నట్టుగా అనిపించిందామెకు

ఒక్క క్షణం.

తల విదిలించి మళ్ళీ కారిడార్‌లోకి చూసింది. అతను అక్కడ లేడు. ఏదో గదిలోకి వెళ్ళినట్టున్నాడు.

గబగబా వెలుపలికివచ్చి, రెండు నిముషాల్లో కారిడార్ దాటేసి, మేడ దిగిపోయింది ప్రియో.

11

విసుగులేకుండా ప్రతి గదీ వెతికాడు హారి ప్రియోకోసం. తను వెదికిన గదిలో ప్రియో లేదని బాగా నిర్ధారణ చేసు కున్నాక గాని, రెండో గదికి వెళ్ళడంలేదు, మొదటి గదిలోని వాళ్ళకు 'క్షమాపణ' చెప్పుకొని.

అన్ని గదులూ వెదికాడు. మేడమీది గదుల్లోగాని, దిగు వనగాని ప్రియోలేదు.

గదులు వెతకడంలో తను పొరపాటు చెయ్యలేదు. అలాం టప్పుడు, హోటల్లో లేకుండా, ప్రియో ఎక్కడికి వెళ్ళగా తుంది?

ఒక్క గదిమాత్రం తనకు అనుమానంగా తోచింది. గదిలో ఎవరూ లేరు.

గదిలో వ్యక్తి, బాత్‌రూంకిగాని, దిగువకుగాని వెళ్ళి వుండొచ్చని, ఆ వ్యక్తి ఎపుడు తిరిగొస్తాడా అని చాలా సేపు ఎదురుచూశాడు హారి.

ఎంత సేపటికీ, ఎవరూ రాలేదు.

ఆ గదిని, అలా రెండుసార్లు పరిశీలించి చూశాడు. కాని, ఫలితం లేకపోయింది.

ఏమీతోచక, కారిడార్ చివరికంతాపోయి ఓ స్టార్లి హోటలు వెనుక భాగంవైపు కలియజూసాడు.

బయట పుచ్చపువ్వులా కాస్తున్న వెన్నెట్లో, స్విమ్మింగ్ పూలు, దాని ప్రక్కనున్న స్నానాల గదులు స్పష్టంగా అవుపించాయి.

అదే సమయంలో స్విమ్మింగ్ పూలు వెనుకనున్న కర్రగేటు తెరుచుకుని, ఎవరో బయటికి ఆత్రంగా కదిలి వెళుతున్నట్టుగా కనిపించారు.

ఎవరది?

దృష్టి నిదానించాడు.

ఆమె ఒక స్త్రీ!

ఆమె ప్రియో యేమో?

ఆవేశంతో గుబగుబలాడిపోయాయి వారి గుండెలు.

ఆమె యిసుక తిన్నెలవైపు నడుస్తోంది.

ఇంత రాత్రివేళ, ఎవరికయినా, యిసుక తిన్నెలవైపు వెళ్ళవలసిన అవసరం ఏమిటి?

ఆమె ప్రియో కావడానికి అన్ని అవకాశాలున్నాయి. తాను, ఆమెకోసం, వెతుకుతున్నాడన్న విషయం ఆమెకెలాగో తెలిసిపోయింది.

ఈ రాత్రికి, తనకంట బడకుండా తప్పించుకోవాలని వెళ్తోందేమో?

త్వరత్వరగా కారిడార్ దాటేసి, మేడమెట్లు దిగి, దిగువకు వచ్చేశాడు.

స్విమ్మింగ్ పూల్ ప్రక్కనుంచి వెళ్ళి, గేటుతీసి, ఇసుక తిన్నెలు చేరుకున్నాడు అయిదు నిముషాల్లో.

కాని, అతను చేరేసరికి ప్రియో అక్కడలేదు.

సముద్రానికి, రెండువైపులా తీరంవైపు ఓసారి చూపులు ప్రసరించాడు.

ఎక్కడా పిట్టమనిషికూడా కన్పడలేదు.

అతనికి రెండు ఫర్లాంగుల దూరంలో పెద్ద యిసుకదిబ్బలున్నాయి.

ప్రియో, యిసుకదిబ్బల కటువైపు వుండవచ్చన్న ఆలోచన కలిగిందాతడికి.

ఇసుక దిబ్బల వైపు వడివడిగా కదిలాడు.

నిశ్శబ్దంగా దిబ్బపైకి ప్రాకుకుంటూ వెళ్లాడు. పైకి చేరుకున్నాక, ఇసుకలోకి బాగా వంగి దిగువకు దృష్టి సారించాడు.

యెవరో, ఉరకలు వేస్తున్న సముద్ర కెరటాల కభిముఖంగా కూచునున్నారు.

ఆమె మిస్ ప్రియో యేనా?

చంపే ముందు నిర్ధారణ చేసుకోవాలనున్నాడు. రీటా విషయంలో జరిగిన పొరపాటు పునరావృతం కాకూడదు.

"ప్రియో!"

కేకేసాడు.

అంతే!—

ప్రియో ఒక్క ఉదటున లేచింది గెంటినట్టుగా. సముద్ర వొడ్డున, యిసుకలో పరుగెత్త సాగింది, బెదిరిన లేడి పిల్లలా.

ఆమె ప్రియో అన్న విషయం రూఢి అయింది హారికి. జేబులోంచి పిస్టలు తీసి, పారిపోతున్న ప్రియోని గురి చూసి కాల్చాడు.

గుండు ఆమెకు తగల్లేదు, రెండో సారి కాల్చాడు. యీసారి కూడా తప్పింది.

మూడవసారి, జాగ్రత్తగా చూసి, కాల్చాడు. గుండు ఆమెకు తగిలింది.

జబ్బ పట్టుకుని, బాధతో మెలితిరిగిపోతూ రెండు నిముషాలు ఉండిపోయింది.

అయినా, మరుక్షణంలో శక్తి కూడగట్టుకుని, మళ్ళీ పరుగెత్తసాగింది.

లాభంలేదు! ప్రియో యీసారి తప్పించుకోవడానికి వీలులేదు.

మళ్ళీ మళ్ళీ కాల్చాడు. గుళ్ళు అయిపోయాయి. ఖాళీ అయిపోయిన పిస్టల్ చూసి నివ్వెరపోయాడు.

లేదు! ఆమె పారిపోవడానికి వీలులేదు. ఆమె పీక పిసికయినా ఆమెను చంపి తీరాలి!

హారి కూడా లేచి, ఆమెను అందుకోవడానికి పరుగెత్తసాగాడు.

జబ్బలో దిగబడిన గుండు విపరీతంగా సలుపుతున్నా, లక్ష్యం చెయ్యకుండా, శక్తంతా కూడగట్టుకుని పరుగెత్తుతోంది ప్రియో.

ఆమె వైపు రివ్వున బాణంలా దూసుకు వస్తున్నాడు హారి.

అతని పిస్టలులో గుళ్ళయి పోయాయని అనిపించగానే ఆమె ప్రాణాలు కొంచెం కుదుట పడ్డాయి. కాని, జబ్బలో నుండి రక్తం విపరీతంగా కారిపోసాగింది. పరుగెత్తటానికి ఓపిక నశించిపోతూంది. అయినా తను అతడ్ని తప్పించుకోవాలి, దొరికిపోతే తనకు ఒక్క చావు తప్పదు.

శక్తంతో కూడగట్టుకొని ప్రియో పరుగెడుతోంది. ఇసుకలో కాలు తీసి కాలు వెయ్యడం బహు కష్టంగా ఉంది. పైగా స్లిప్పర్లు, కాలుకి, చెప్పుకు మధ్య యిసుక చేరి, కాలు వెనక్కి గుంజుతున్నట్టుగా ఉంది.

స్లిప్పర్లు వదిలేసింది.

ఇప్పుడు కాస్త ఫరవాలేదు. ఇందాకటికన్నా, కాళ్ళు తేలిగ్గా వేస్తున్నాయి.

పరుగెడుతూ పరుగెడుతూ, హంతకుడు ఎంత దూరంలో ఉన్నాడో అని, వెనక్కి తిరిగి చూసింది.

చాలా ముందుకు దూసుకు వస్తున్న హారి, ఫర్లాంగు దూరంలో ఉన్నాడు తనకు.

ఆమె గుండెల్లో గుబులు రెట్టింపయింది.

ప్రియో ఒక్కొక్క అడుగు దగ్గరవుతున్న కొద్దీ, హారి హృదయంలో అలలెత్తిన ఆనందం చెప్పనలవి కాదు.

యెట్టకేలకు తన ఆశయం నెరవేర బోతోంది. సరోజ ఆత్మకు శాంతి కలగబోతోంది. తన గుండెల్లోని, ఇన్నాళ్లూ రగిలిన ప్రతీకార జ్వాల చల్లారబోతోంది.

ఇనుమడించిన ఉత్సాహంతో ఉరుకుతున్నాడు హరి ప్రియోను అందుకోవాలని.

ప్రియోది చిన్న మెడ. దానిచుట్టూ తన చేతులు బిగిస్తాడు. తనను విడిపించుకోవాలని ప్రియో గింజుకుంటుంది. కొట్టుకుంటుంది. తన చేతుల్ని లాగేస్తుంది. బలాన్నంతా ఉపయోగించి, ఇంకా లాభంలేకపోతే, గోళ్ళతో గిచ్చుతుంది. అయినా, తను వదలడు. ఆమె శ్వాస నిలిచిపోయి, నిశ్చేతనంగా నేలకొరిగేవరకూ, బిగించిన తన చేతులు సడలించడు. ఆమె కళ్ళు బయటికి పొడుచుకువస్తాయి. వాడిపోయిన మందార మొగ్గలాగు నాలిక నోట్లో మెలితిరిగి వేలాడిపోతుంది.

ఉప్పొంగిన ఆవేశంతో పరుగెత్తుతున్నాడు.

ప్రియోకి పరుగెత్తడం కష్టమయిపోతోంది పోనుపోను. జబ్బులో దూరిన గుండు రక్తం తోడేస్తోంది బయటకు విపరీతంగా.

అయినా, పరుగెడుతోంది!

కాని, ఎంత దూరం యిలా? ఎంతసేపని యిలాగ పరుగెత్తగలదు?

తనకు రక్షణ దొరికేమార్గం కనిపించలేదు ఎటు చూసినా. తను హోటల్లో ఉండిఉంటే, తనకు సెక్యూరిటీస్టాఫ్ అయినా రక్షణ ఉండేది.

ఇప్పుడు గట్టిగా కేకేసినా లాభంలేదు. అన్ని శబ్దాల్నీ మింగేసే సముద్రపుహోరు ఒకప్రక్క, ఇంకోప్రక్క అర్ధరాత్రివేళ.

తను హంతకుడి చేతిలో దిక్కుమాలిన చావు చావడ

మేనా?

లేదు! లేదు! అలా కావడానికి వీలులేదు.

పరుగెత్తుతూ, ఓసారి వెనక్కి తిరిగిచూసింది.

అతడు పదిగజాల్లో మాత్రమే ఉన్నాడు.

ప్రియో పూర్తిగా పిచ్చిదయిపోయింది.

వచ్చేస్తాడు! తప్పదు! తను అతని చేతిలో దిక్కుమాలిన చావు చావక తప్పదు!

అయ్యో! ఏం చెయ్యడం? కాళ్ళూ, చేతులూ అడ్డం మానే శాయి.

అక్కడే కూలబడిపోయింది. పిచ్చిగా యిసుకలో చేతులుగుచ్చి, యిసుక ఎత్తిపోస్తోంది.

అతడు అయిదు గజాల్లోనే ఉన్నాడు.

లాభంలేదు. తను ప్రతిఘటించి తీరాలి. తాను అతని చేతిలోచావడం తథ్యమయినా, పోరాడితీరాలి, ఆఖరి ఊపిరి వరకూ.

అంతే!___

హరి ఆమెను యింకో క్షణంలో అందుకుంటాడనగా, ఆమె మనస్సులో మెరపులాంటి ఆలోచన!

అతడు చేరువగా వచ్చి, ముందుకువంగి, ఆమె మెడ అందుకోబోయాడు.

చక్! చక్! చక్! చక్!

సూటిగా, దోసిళ్ళతో యిసుకయెత్తి, అతని కళ్ళల్లోకి కొట్టింది.

అంతే!

అతని కళ్ళనిండా యిసుకే! తాత్కాలికంగా గుడ్డివా డయిపోయాడు.

ఎలాగో, కళ్ళు తెరిచి, ఆమె ఉనికిని గుర్తించి తిరిగి అందుకోబోయాడు.

చక్! చక్! ఆమె మళ్ళా ఇసుక విసిరింది.

ఆమె చేతుల్లోకి ఇసుక వచ్చి, అతని కళ్ళల్లో కూరుకు పోయింది.

“అబ్బా!” మూలిగాడు కళ్లు కరకర మండిపోతుంటే.

ఆదేసమయంలో ఆమెకు అందుబాటుగా, ఓరాయి కనిపించింది.

ఆమెను క్రూరఆవేశం ఆవహించింది.

దాన్ని అందుకుని, కళ్ళు కనబడక అటూ యిటూ చేతులు సారించి తడుముతున్న, హరి తలమీద గట్టిగా మోదింది.

“అమ్మో!”

బాధగా కేకవేశాడు అతడు. నేలను పడిపోయాడు రక్తం కారుతున్న తలను పట్టుకుని.

అదను కనిపెట్టి, యింకే మాత్రం వ్యవధి యివ్వకుండా, అదే రాయితో... ఒకటి, రెండు, మూడు... అతడు నిర్జీవుడయ్యేంత వరకూ అలా కొట్టుతూనే వుంది. హరి తల పచ్చడి పచ్చడి అయిపోయింది.

పావుగంట పోయాకగాని, ఆమె ఆవేశం చల్లారలేదు.

అప్పుడు గాని తనేం చేసిందో అర్ధం కాలేదు. హరి ఎప్పుడో చనిపోయాడు. తనకు వంట్లో అప్పటిదాకా బాగా రక్తం కారిపోవటం వలన నిస్సత్తువగా వున్నది. లేచి నిలబడే ఓపికకూడా రావటం లేదు. కళ్ళల్లో ఏదో మైకం క్రమ్ము సాగింది. ఎంతో ఓపిక తెచ్చుకుని లేచి నిలబడబోయింది. శరీరం అదుపు తప్పింది. తూలి హరి శవం మీద అలాగే పడి పోయింది.

సముద్రపు టొడ్డున తిరిగి ప్రశాంతం అలుముకొంది.

—: అయిపోయింది :—